ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం
జిల్లా వార్తలు
శనివారం 24, ఆగస్టు 2024

గ్రామ స్వరాజ్యానికి వైసీపీ తూట్లు


- టీడీపీ హయాంలో జోరుగా ఉపాధి పనులు
- సీఎస్‌పురం గ్రామసభలో మంత్రి స్వామి

సి.ఎస్.పురం (పామూరు); ఆగస్టు 23 : జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యానికి గత వైసీపీ పాలనలో జగన్ తూట్లు పొడిచి పంచాయతీలను నిర్వీర్యం చేశారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి విమర్శించారు. సీఎస్‌పురంలో సర్పంచ్ పద్మావతి అధ్యక్షతన శుక్రవారం జరిగిన గ్రామసభలో మంత్రితో పాటు కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీల నిధులను వైసీపీ పాలనలో పక్కదారి పట్టించి ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చివేశారని ధ్వజమెత్తారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ గ్రామసభల్లో గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులను ప్రజలే తీర్మానించుకునే అవకాశం కల్పించిందన్నారు. గత టీడీపీ హయాంలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు. ట్రిపుల్ ఐటీ కాలేజీకి శంకుస్థాపన చేశామని, కానీ గత ప్రభుత్వం ఎక్కడికి తీసుకెళ్లిందో తెలియదని ఎద్దేవా చేశారు. ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ కింద 100 రోజుల పనిదినాలు కల్పించడమే ధ్యేయమన్నారు. వచ్చేనెల నుంచే గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. ప్రతి మండలకేంద్రంలో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామని తెలిపారు.

జిల్లావ్యాప్తంగా శుక్రవారం గ్రామసభలు కోలాహలంగా సాగాయి. గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో ప్రజలు హాజరయ్యారు. ప్రధానంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టేందుకు అవకాశం ఉన్న పనుల గుర్తింపు, గతంలో చేసిన వాటిపై సమీక్ష, తదుపరి చేయాల్సిన వర్క్‌ల ప్రాధాన్యతపై చర్చించి ప్రణాళికలు రూపొందించేలా సభలను నిర్వహించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా గత ప్రభుత్వాలు గ్రామస్థాయిలో సభలు నిర్వహించేవి. కీలక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యేవారు. అయితే ఈసారి అందుకు భిన్నంగా సాగాయి. ఒకేరోజు జిల్లాలోని మొత్తం 727 గ్రామాల్లోనూ సభలు నిర్వహించారు. పలుచోట్ల వందల సంఖ్యలో ప్రజలు హాజరై పనులపై చర్చించారు.



ఒంగోలులోని కలెక్టరేట్ వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా తదితరులు



సీఎస్‌పురం సభలో మాట్లాడుతున్న మంత్రి స్వామి, వేదికపై కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే ఉగ్ర

గ్రామ సభల కోలాహలం

- పల్లె ప్రగతికి ప్రతిన
- పంచాయతీరాజ్ పునరుజ్జీవం వైపు అడుగులు
- ఉపాధి అనుసంధానంతో భారీగా పనులు
- సీఎస్‌పురంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ స్వామి
- ఇతర కీలక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం
- పలు సమస్యలను ఏకరువు పెట్టిన ప్రజానీకం

ఒంగోలు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సర్వనాశనం చేసింది. అందులోనూ అత్యంత ప్రధానమైన గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసింది. దీనిని సరిదిద్ది ఆ వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించే లక్ష్యంతో స్వర్ణ గ్రామాల పేరుతో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు ప్రత్యేక దృష్టితో ఈ కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు అన్ని పంచాయతీల్లో గ్రామ సభల నిర్వహణకు ఆదేశించారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే పనులు, అలాగే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం మెటీరియల్ కోటా కింద నిధులు సాధించడమే వాటి లక్ష్యం. వివిధ వర్గాల వారికి వ్యక్తిగతంగా కూడా లబ్ధి చేకూరేలా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. తద్వారా పల్లె ప్రగతికి ఉపకరించేలా దాన్ని రూపొందించింది.

సభల్లో సమస్యల ప్రస్తావన

గ్రామాల అభివృద్ధి లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించి అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. అందుకు అనుగుణంగా గ్రామ సభలకు పెద్దసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. పలు సమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తెచ్చారు. గ్రామ ఉమ్మడి, అభివృద్ధి అంశాలతోపాటు వ్యక్తిగత సమస్యలను వివరించారు. ప్రధానంగా రోడ్లు, డ్రైన్లు, మరుగుదొడ్లు, తాగునీరు, ఇళ్లస్థలాలు వంటి అంశాలతోపాటు భూసమస్యలు, పెన్షన్లు ఇతర సమస్యలను సభల్లో అధికారుల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి వారు హామీ ఇచ్చారు. మొత్తం మీద చాలాకాలం తర్వాత గ్రామాల్లో ప్రజలతో ఉమ్మడిగా నిర్వహించిన ఈ సభలు కోలాహలంగా సాగాయి.

పనుల గుర్తింపు ప్రధానం

మండలం యూనిట్‌గా ఎంపీడీవోల పర్యవేక్షణలో అన్ని పంచాయతీల్లోనూ గ్రామ సభలను నిర్వహించారు. సంబంధిత శాఖల సిబ్బంది, అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. మొత్తం 87 రకాల పనులను ప్రభుత్వం జాబితాలో ఉంచగా, ఆయా గ్రామాల్లో చేపట్టాల్సినవి గుర్తించారు. కనిగిరి నియోజకవర్గంలోని సీఎస్‌పురంలో జరిగిన సభలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, అక్కడి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. బేస్తవారపేటలో నిర్వహించిన సభలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొనగా దరిమడుగు సభలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఒంగోలు మండలం యరజర్లలో జరిగిన సభలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, తొర్రగుడిపాడులో జరిగిన సభలో ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ భాగస్వామ్యమయ్యారు. అలాగే ఎర్రగొండపాలెంలో జరిగిన సభలో ఆ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు, దర్శి నియోజకవర్గంలోని పూరిమెట్ల, తూర్పుగంగవరం గ్రామసభల్లో టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో స్థానిక సంస్థల ప్రతినిధులు, వివిధ స్థాయి నాయకులు హాజరుకాగా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సభలు ఏర్పాటు చేశారు.

అజరామరం.. ప్రకాశం

- రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకం
- మంత్రి డాక్టర్ స్వామి
- ఆంధ్రకేసరికి ఘన నివాళి

ఒంగోలు (కలెక్టరేట్), ఆగస్టు 23 : అటు స్వాతంత్ర్య పోరాటంలోనూ, ఇటు రాష్ట్ర అభివృద్ధిలోనూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోషించిన పాత్ర అజరామరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి అన్నారు. ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని ఆయన విగ్రహానికి శుక్రవారం ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రకాశం పంతులు జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించి ఆయన మునిమనుమడు సంతోష్ కుమార్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వామి మాట్లాడుతూ ఆంధ్రకేసరి సంపాదించినదంతా దేశసేవ కోసమే వెచ్చించిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి వాటిలో ప్రకాశం పంతులు పాత్ర ఎంతో ఉందన్నారు. ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు ఎన్నో మంచి పనులు చేశారని కొనియాడారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి ప్రకాశం పంతులు అని కీర్తించారు. లక్ష్య సాధనలో నేటి యువత ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఆర్డీవో సుబ్బారెడ్డి, ఏఎస్పీ కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఆర్వోబీ నిర్మాణంపై రైల్వే అధికారులతో చర్చిస్తున్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ముత్తుముల

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తాం

- ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి హామీ
- వంతెన ప్రతిపాదిత ప్రాంతంలో పర్యటన

గిద్దలూరు టౌన్, ఆగస్టు 23 : గిద్దలూరు పట్టణ ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న రాచర్ల రైల్వేగేటు సమస్యను పరిష్కరిస్తామని ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి హామీ ఇచ్చారు. అక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శుక్రవారం వారు రైల్వే, ఆర్అండ్‌బీ, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిద్దలూరు ప్రాంతానికి వచ్చిన సందర్భంగా రాచర్ల రైల్వేగేటు వద్ద ఆర్వోబీని నిర్మించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం అధికారంలోకి రావడంతో సమస్య పరిష్కారంపై అధ్యయనానికి తమను పంపించారని తెలిపారు. ప్రధానంగా ఇక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ఆర్వోబీ నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎమ్మెల్యే ముత్తుముల మాట్లాడుతూ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఆవశ్యకతను గుర్తించి సంబంధిత అధికారులతో కలిసి అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. అధికారులతో కలిసి ఆప్రాంతాన్ని ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలించారు. అతిత్వరలోనే రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్మాణం చేపడతామన్నారు. వారి వెంట రైల్వే జోనల్ అధికారులు, ఆర్అండ్‌బీ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఉన్నారు.



ఎనిమిది మంది డీటీలకు అడ్‌హాక్ ప్రమోషన్లు

- కలెక్టర్ అన్సారియా ఉత్తర్వులు

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 23 : జిల్లాలో పనిచేస్తున్న ఎనిమిది మంది డిప్యూటీ తహసీల్దార్లకు అడ్‌హాక్ ఉద్యోగోన్నతులు కల్పించారు. వారికి తహసీల్దార్లుగా పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈమేరకు కలెక్టర్ తమీమ్ అన్సారియా శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. కలెక్టరేట్‌లోని పీఎస్‌పీపీ డీటీగా పనిచేస్తున్న పి.మురళిని కొండపి, మార్కాపురంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీగా పనిచేస్తున్న జి.అంజనేయులును టంగుటూరు తహసీల్దార్‌గా నియమించారు. పొదిలిలో రీసర్వే డీటీగా పనిచేస్తున్న కె.శాంతిని దోర్నాల, వెలిగండ్లలో డీటీగా పనిచేస్తున్న సిహెచ్.నాగార్జునరెడ్డిని మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయ కేఆర్‌సీసీ స్పెషల్ తహసీల్దార్‌గా, నెల్లూరు జిల్లా కందుకూరు తహసీల్దార్ ఆఫీసు డీటీ బి.జనార్దన్‌ను జరుగుమల్లి, మార్కాపురం తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డీటీగా పనిచేస్తున్న డి.భాగ్యలక్ష్మిని కొమరోలు తహసీల్దార్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. చీమకుర్తిలో డీటీగా పనిచేస్తున్న బి.సత్యసాయి శ్రీనివాసరావును కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా, వైపాలెం ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీగా పనిచేస్తున్న ఎ.జితేంద్రకుమార్‌ను బేస్తవారపేట తహసీల్దార్‌గా, కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న టి.రవిని సింగరాయకొండ తహసీల్దార్‌గా నియమించారు.

ఇద్దరు తహసీల్దార్ల బదిలీ

జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దోర్నాల తహసీల్దార్‌గా పి.బాలాజీ విశ్వనాథ్‌ను కనిగిరి ఆర్డీవో కార్యాలయ ఏవోగా నియమించారు. మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కేఆర్‌సీసీ స్పెషల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న కె.దాసును అర్ధవీడు తహసీల్దార్‌గా బదిలీ చేశారు.

డ్వామా పీడీపై విచారణ

- జేసీ చాంబర్‌కు హాజరైన సెక్షన్ అధికారులు

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 23 : జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పీడీ అర్జున్‌రావు వ్యవహార శైలిపై జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ విచారణ చేశారు. కలెక్టరేట్‌లోని జేసీ చాంబర్‌లో శుక్రవారం సాయంత్రం ఈ విచారణ చేపట్టారు. ఇటీవల క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బందిని విచారించిన జేసీ తాజాగా డ్వామా కార్యాలయంలో పనిచేసే వివిధ సెక్షన్ల అధికారులను విచారించారు. డ్వామా పీడీపై వస్తున్న ఆరోపణల గురించి జేసీ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఆయన బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఉద్యోగుల పట్ల ఏ విధంగా వ్యవహరించారు? ఎలా మాట్లాడతారు? తదితర అంశాలపై ఆరా తీసినట్లు సమాచారం.



విచారణకు హాజరైన డ్వామాలోని సెక్షన్ అధికారులు

బ్యాంకు ఖాతాలకు ఆధార్ సీడింగ్ తప్పనిసరి

- ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులు వెంటనే చేయించుకోవాలి

ఒంగోలు (విద్య), ఆగస్టు 23 : జాతీయ ఉపకార వేతన పరీక్ష నేషనల్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)నకు ఎంపికైన విద్యార్థుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ సీడింగ్ తప్పని సరి అని ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కె.శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2019, 2020, 2022 సంవత్సరాల్లో ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులు ప్రస్తుతం 9,10,11,12 తరగతులు చదువుతూ పోర్టల్‌లో నమోదు, రెన్యువల్ చేసుకున్న కొందరు ఆధార్‌ను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేయలేదన్నారు. ఫలితంగా స్కాలర్‌షిప్ మొత్తాలు నిలిచిపోయాయన్నారు. ఈ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు పొందేందుకు ఈనెల 31లోపు తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్‌ను అనుసంధానం చేయించుకొని నేరుగా నగదు జమయ్యే విధంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

కొనసాగుతున్న నిరసనలు

- కోల్‌కతా ఘటనపై ఒంగోలులో న్యాయవాదుల ఆందోళన
- బ్యాంకు ఉద్యోగుల కొవ్వొత్తుల ప్రదర్శన
- హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్



జిల్లా కోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఒంగోలు(కలెక్టరేట్)/ కార్పొరేషన్, ఆగస్టు 23 : కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారానికి నిరసనగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఒంగోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా కోర్టు వద్ద న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగిశెట్టి మోహన్‌దాస్, ఏల్చూరి సురేంద్రలు మాట్లాడుతూ హత్యాఘటనపై సమగ్ర విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదులు సిరిగిరి సరళ, జాజుల మాధురితోపాటు కె.అరుణ, దీపాలత, గ్రేస్ కుమారి, ఇందిర, బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

బ్యాంకు ఉద్యోగుల ర్యాలీ

కోల్‌కతా ఘటనను నిరసిస్తూ అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని చర్చి సెంటర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు పోరాడుతున్న వైద్యుల ప్రాణాలనే తీయడం దుర్మార్గమన్నారు. హత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాజీవ్ రతన్‌దేవ్, కార్యదర్శి ఎం.నరేంద్ర, జాయింట్ సెక్రటరీ సుబ్బారావు, పీడీసీసీ బ్యాంకు జనరల్ మేనేజరు కుంభా రాఘవయ్య, వేణు, లోకనాథం, పార్థసారథి, జమీర్ బాషా, జీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు



జీజీహెచ్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ప్రతినిధులు

సహజ డెలివరీలు పెంచడంలో మంత్రసానీల పాత్ర కీలకం

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 23 : సహజ డెలివరీలను పెంచడంలో మంత్రసానీల పాత్ర కీలకమని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఏపీ ప్రభుత్వం, ఫౌండేషన్, యూనిసెఫ్ మధ్య ఒప్పందంలో భాగంగా ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ప్రతినిధులు శుక్రవారం జీజీహెచ్‌ను సందర్శించారు. కొద్దిరోజులుగా ఇక్కడ జీజీహెచ్‌లో బృందం శిక్షణ పూర్తి చేసిన అనంతరం మాట్లాడుతూ క్షేత్ర స్థాయి నుంచి నేర్చుకున్న అంశాలపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ సహజ డెలివరీలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఈ ప్రోగామ్ లక్ష్యాలను సిబ్బందికి వివరించారు. ఫౌండేషన్ ప్రతినిధులు గువ్వల నాగేంద్ర, సీనా దొండపాటి, ఆదేలా హమీల్టన్, లూసియా ఫ్లోర్స్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ తరుపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. శస్త్ర చికిత్స లేని ప్రసవాలను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్ తల్లీబిడ్డకు అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రిమ్స్ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్, ఆర్ఎంవో డాక్టర్ చెంచయ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ సంపూర్ణమ్మ హెచ్‌వోడీ డాక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.



రూ. 10 లక్షల చెక్కును అందజేస్తున్న ఎంపీ మాగుంట

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 23 : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి ఒంగోలులోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ. 10 లక్షల చెక్కును అందజేశారు. స్థానిక మాగుంట కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ చెక్కును అందజేశారు. మేదరమెట్లకు చెందిన గుడిపాటి బ్రహ్మాజీ ఇటీవల పోస్టాఫీసు నుంచి రూ. 399 విలువ గల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్‌ను పాలసీ తీసుకున్నారు. దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురై మృతిచెందారు. దీంతో రూ. 10 లక్షల క్లెయిమ్ చెక్కును గుడిపాటి అరుణకు అందజేశారు. ప్రకాశం పోస్టల్ డివిజన్ ఎస్ఎస్‌పీఎండీ జాఫర్‌సాధిక్ మాట్లాడుతూ పోస్టాఫీసు ద్వారా ఇన్సూరెన్స్ పాలసీ రూ. 549కి రూ. 10 లక్షల బీమా, రూ. 749 పాలసీకి రూ. 15 లక్షల బీమా ఉందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రేపు సబ్‌జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 23 : జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన బాల, బాలికల, సబ్‌జూనియర్స్ జట్లు ఎంపిక జరుగుతుందని అసోసియేషన్ కార్యదర్శి ఎస్.సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు మైనంపాడులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల వద్దకు చేరుకోవాలని తెలిపారు. ఎంపికైన జట్లు సెప్టెంబరు 13 నుంచి మూడు రోజులపాటు తూర్పుగోదావరి జిల్లా అన్నవరంలో జరిగే అంతర్ జిల్లాల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ 9010613146 ద్వారా సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యే విజయకుమార్‌ను కలిసిన డీఎస్పీ

ఒంగోలు(క్రైం)ఆగస్టు23 : సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌ను ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంగమూరు రోడ్డులోని బీఎన్ నివాసంలో డీఎస్పీ కలిసి బొకే అందజేశారు. నియోజకవర్గంలో శాంతి భద్రతల సమస్యలను చర్చించారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు : నం. 1) శ్రీ గొల్లప్రోలు కృష్ణ, తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38/ఏ, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187 నం.2) శ్రీమతి గొల్లప్రోలు సుబ్బాయమ్మ, భర్త గొల్లప్రోలు కృష్ణ, డి.నం.1-38/ఏ, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.3) మెసర్స్ కైలాస్ హెచరీ, డి.నం.2/238, బచ్చులవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187. నం.4) మెసర్స్ తేజ ఆక్వా ఎంటర్‌ప్రైజెస్, డి.నం.3/70, పుల్లరివారి పాలెం గ్రామం, రామన్నపేట, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.5) శ్రీ మాచని మాధవ, తండ్రి వెంకటస్వామి, డి.నం.1-60, బచ్చులవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.6) శ్రీ కోల శ్రీనివాస రావు తండ్రి బాల రావయ్య, డి.నం.6-109ఏ, పందిళ్ళపల్లి గ్రామం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187, నం.7) శ్రీ గొల్లప్రోలు తులసీరామ్ తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38, బచ్చులవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.8) శ్రీ గొల్లప్రోలు రాజా తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38/ఏ, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187. నం.9) శ్రీ గద్దం శ్రీనివాస రావు తండ్రి శ్రీ రాములు, డి.నం.6-66, కొత్తపాలెం, చల్లారెడ్డి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187.నం.10) శ్రీ వాకా వెంకటేశ్వర్లు, తండ్రి పెద వెంకటేశ్వర్లు, డి.నం.1-93, బచ్చులవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187 వారి నుండి 9.07.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయిలతో కలిపి 08.07.2024 నాటికి రూ.4,17,50,483/- (రూపాయలు నాలుగు కోట్ల పదిహేడు లక్షల యాభై వేల నాలుగు వందల ఎనభై మూడు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-బి : (శ్రీ గొల్లప్రోలు కృష్ణ, తండ్రి శ్రీ రాములుకు చెందిన ఆస్తి)
ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ జిల్లా, కొత్తపట్నం మండలం, పాదర్తి గ్రామపంచాయతీ మరియు గ్రామ సర్వే నం.786/6, పాదర్తి, ఎ.4.40 సెంట్ల విస్తీర్ణం కలిగిన భూమి మరియు దానిలో "కైలాస్ హెచరీ" అనే పేరు మరియు శైలిలో ఉన్న హేచరీ. సరిహద్దులు: తూర్పు: పెదివలి బ్రీమేంద్ర ప్రసాద్ వ్యవసాయ భూమి, దక్షిణం: సిద్దాల నాగమ్మ వ్యవసాయ భూమి, పశ్చిమం: దొంక, ఉత్తరం: షేక్ మాలిక్ బాషా, షేక్ ఆలేశా విక్రయించిన వ్యవసాయ భూమి.

రిజర్వు ధర: రూ. 3,60,00,000/-
(రూపాయలు మూడు కోట్ల అరవై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
10-09-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, నం.37-1-167(55), గ్రౌండ్ ఫ్లోర్, వాసు ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002. టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.9347078104

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, నం.37-1-167(55), గ్రౌండ్ ఫ్లోర్, వాసు ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.9347078104లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెటును అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 11.07.2024 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001. CIN - L65110TN1904PLC001287.
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్: www.cityunionbank.com

గ్రామాల అభివృద్ధే టీడీపీ కూటమి లక్ష్యం

యరజర్ల గ్రామసభలో దామచర్ల

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 23 : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, పంచాయతీ నిధులన్నీ పక్కదారి మళ్లించిందని, టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే గ్రామ స్థాయి నుంచే అభివృద్ధికి శ్రీకారం పలుకుతున్నదని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలు నియోజకవర్గం పరిధిలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో 'గ్రామసభ'కు ఎమ్మెల్యే దామచర్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామ సభలు నిర్వహించిందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం, ప్రజలను భాగస్వాములుగా చేసుకుంటూ గ్రామ సభలు నిర్వహించి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. యరజర్ల గ్రామ సమగ్రాభివృద్ధి కోసం ఈ ఏడాదిలో తొలి విడదతగా రూ. 1.20 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మిగతా నిధులను దశల వారీగా విడుదల చేసి, గ్రామ పంచాయతీలకు పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన దాదాపు రూ.13 వేల కోట్ల రూపాయల నిధులను గత వైసీపీ ప్రభుత్వం దారిమళ్లించి ఇతర అవసరాలకు వినియోగించిందన్నారు. తద్వారా గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ కూడా చల్లే పరిస్థితి లేదన్నారు. దీని వల్ల గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని దామచర్ల పేర్కొన్నారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో మహాకూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.990 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధుల ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం చేసి, గ్రామాలను అందంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజి, బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



యరజర్ల గ్రామసభలో మాట్లాడుతున్న దామచర్ల

సమష్టిగా పనిచేద్దాం.. నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం

- కార్పొరేటర్లతో సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 23 : సమష్టిగా కృషి చేద్దాం.. నగరాన్ని అభివృద్ధి చేసుకుందామకని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ కార్పొరేటర్లకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో కార్పొరేటర్లతో సమావేశం అయ్యారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్లతోపాటు, టీడీపీ కూటమి కార్పొరేటర్లతో తొలిసారి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధిపై వారికి దిశా నిర్దేశం చేశారు. నిన్న మొన్నటి వరకు జరిగిన విషయాలు వదిలేయాలన్నారు. అందరూ కలిసి పనిచేసి, పార్టీకి మంచి పేరు తీసుకురావడంతోపాటు, ఒంగోలు నగరాన్ని మరింత అభివృద్ధివైపు తీసుకెళ్ళాలన్నారు. డివిజన్ల వారీగా అవసరమైన పనుల నివేదికను సిద్ధం చేయాలన్నారు. పార్టీలు వేరంటూ ఎలాంటి అభిప్రాయభేదాలు లేకుండా అందరం ఒకే పార్టీ సభ్యులుగా కలిసి, మెలిసి ముందుకు సాగాలన్నారు.

అలాగే టీడీపీ కూటమి కార్పొరేటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగదని అన్నారు. ఇదిలా ఉండగా వైసీపీ నుంచి వచ్చిన వారికి ఎలాంటి అవసరం ఉన్నా తనను నేరుగా కలిసి చెప్పుకోవచ్చని తెలిపారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా కలిసి పనిచేసి, టీడీపీ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ముఖ్యంగా ప్రజలకు రోజూ తాగునీరు, పారిశుధ్యం మెరుగు, రోడ్లు, డ్రైన్‌లు, ఇతర అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు. సమావేశంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి వెంకట సూర్య నారాయణ, (బుజ్జి), కార్పొరేటర్లు దాచర్ల వెంకటరమణయ్య, మలగా రమేష్, పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి, చింతపల్లి గోపి, వేమూరి మాల్యాద్రితోపాటు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనులతో గ్రామాల అభివృద్ధి

ఏఎంసీ మాజీ చైర్మన్ రామయ్యచౌదరి



వెన్నూరు గామసభలో మాట్లాడుతున్న రామయ్య చౌదరి

కొండపి, ఆగస్టు 23 : ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు లభించడంతోపాటు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కొండపి ఏఎంసీ మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి అన్నారు. ఉపాధి హామీ పనుల గుర్తింపు కోసం వెన్నూరులోని గ్రామ సచివాలయం ఆవరణలో సర్పంచ్ గొర్రెపాటి సంధ్యారాణి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామసభలో పలు పనులకు తీర్మానాలు చేశారు. పెదకండ్లగుంటలో మాజీ సర్పంచ్ తానికొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన సభలో గ్రామంలో కొత్తగా విద్యుత్ లైన్లు, పూడికతీత పనులకు ప్రతిపాదనలు చేశారు. ముప్పవరంలో సర్పంచ్ బత్తుల సులోచన అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.

చతుకుపాడులో...

జరుగుమల్లి మండలం చతుకుపాడులో సర్పంచ్ కోడూరి ఎస్తేరమ్మ అధ్యక్షతన ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి పి.రామకృష్ణ, వీఆర్వో బి.మధుసూదనరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

టంగుటూరులో..

టంగుటూరు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనుల గుర్తింపునకు శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. టంగుటూరు సభలో సర్పంచ్ మద్దిరాల మమత ,డీఆర్‌డీఏ పీడీ వసుంధర, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, ఎంపీడీవో రత్నజ్యోతి, వెటర్నరీ ఏడీ సుధీర్, టీడీపీ సీనియర్ నేత బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ మక్కెన కోటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కందుకూరి రాంబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, ఏపీవోసుభాషిణి పాల్గొన్నారు.

ఎం.నిడమలూరులో

మండలంలోని ఎం.నిడమలూరులో పంచాయతీ కార్యదర్శి సుబ్బాయమ్మ అధ్యక్షతన ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు ఎం.అరుణకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు మేళం చిన్నమ్మాయి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కాకుమాని శ్రీకాంత్, ఎస్ఎంసీ చైర్మన్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

సింగరాయకొండలో..

సింగరాయకొండ : మండలంలోని పది గ్రామాల్లో శుక్రవారం ఉపాధి హామీ పథకానికి సంబంధించిన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతులపై చర్చించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, నోడల్ అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఉపాధి పనులను గుర్తించాలి

మద్దిపాడు, ఆగస్టు 23: ఉపాధి హామీ పథకం కింద పంచాయతీలో పనులు గుర్తించి అభివృద్ధికి దోహదపడాలని మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణ తెలిపారు. శుక్రవారం ఇనమనమెళ్లూరు గ్రామసభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈవోఆర్డీ రఘుబాబు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ ద్వారా ప్రాధాన్యత కలిగిన పనులను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వెల్లంపల్లి గ్రామ సర్పంచ్ చిట్టిబోయిన అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడే ఉపాధి హామీ పనులను గుర్తించి అమలు చేస్తామన్నారు. గ్రామ కార్యదర్శి మాధవి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అద్దేపల్లి లక్ష్మీ దుర్గ భవాని, టీడీపీ గ్రామ అధ్యక్షుడు ముచ్చు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కొలచనకోట గ్రామంలో ఉపాధి హామీ గ్రామ సభలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నున్న బాలసుబ్రహ్మణ్యం మాట్లాడారు. కార్యక్రమంలో కావూరి శ్యామ్ సుందర్, నారాయణ వంశీ కిరణ్, డిప్యూటీ తహసీల్దార్ ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు. దొడ్డవరప్పాడులో జరిగినసభలో సర్పంచ్ బెజవాడ శ్రీరామమూర్తి, మాజీ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి, తెలుగుదేశం పార్టీ నాయకులు ముల్లూరి మురళి, వ్యవసాయ అధికారి కే.రమేష్ బాబు పాల్గొని ఉపాధి హామీ పనులను గుర్తించారు.

ఘనంగా ఆంధ్రకేసరి జయంతి



ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దామచర్ల, మాగుంట తదితరులు

ఒంగోలు (కల్చరల్),ఆగస్టు 23:ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక లాయర్‌పేట రైతుబజార్ దగ్గర ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో విగ్రహదాత పొన్నలూరి శ్రీనివాస ఫణి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కామరాజుగడ్డ కుసుమకుమారి, ఎస్ఏటీ రాజేష్, గంజాం రంగనాథ్, ధేనువకొండ సుబ్బారావు, ఉప్పలపాటి వంశీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో..

ఒంగోలు(క్రైం): ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుకు పోలీసు శాఖ తరుపున ఎస్పీ ఏఆర్ దామోదర్ ఘననివాళి అర్పించారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రకాశం చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదనపు ఎస్పీ కె.నాగేశ్వరరావు ,ఏఆర్ అదనపు ఎస్పీ అశోక్‌బాబు , ఏవో సులోచన, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్,ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రకాశం పంతులు జయంతిని సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

చిరస్మరణీయుడు ప్రకాశం పంతులు

ఒంగోలు(విద్య) : దేశం కోసంసర్వం త్యాగం చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు చిరస్మరణీయుడని ప్రముఖ డాక్టర్ బి.జవహర్ అన్నారు. స్థానిక ఆంధ్రకేసరి యూనివర్శిటీలో శుక్రవారం నిర్వహించిన ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ రాజమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి.హరిబాబు, డీన్ డి. వెంకటేశ్వరరెడ్డి, సోమశేఖర్, హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్,రమేష్ తదితరులు ఉన్నారు.

టంగుటూరిని స్ఫూర్తిగా తీసుకోవాలి

టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్యసాహసాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని ఒంగోలు ట్రిపుల్ ఐటీడైరెక్టర్ భాస్కర్ పటేల్ కోరారు. టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్, ఎఫ్‌వో షేక్ మీరావలి,డీన్ రూపస్ కుమార్,పి. సురేష్‌బాబు, సౌమ్య, సంపత్‌బాబు తదితరులు ఉన్నారు.

టంగుటూరులో

టంగుటూరు : ప్రకాశం పంతులు జయంతిని టంగుటూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి సర్పంచ్ మద్దిరాల మమత, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, టీడీపీ సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి జగదీష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు : ధీశాలి టంగుటూరి ప్రకాశం పంతులు అని జేసీ గోపాలకృష్ణఅన్నారు. ప్రకాశం పంతులు జన్మస్థలం వినోదరాయునిపాలెం గ్రామంలోని జిల్లా పరిష్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఆంధ్రకేసరి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, ఆర్డీవో సుబ్బారెడ్డి, జేడీఏ బేబిరాణి, తహసీల్దారు కె.ప్రవీణ్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

దీన్‌దయాళ్ స్పర్శయోజనకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 23 : పోస్టల్ శాఖ నిర్వహించే ఫిలాటలి స్టాంప్ కలెక్షన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించే విధానంలో భాగంగా దీన్ దయాళ్ స్పర్శ్ యోజన 2024 స్కాలర్‌షిప్ పథకాన్ని అమలుచేయనున్నట్లు ప్రకాశం పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఎండీ అహ్మద్ జాఫర్ సాధిక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుకునే వారు అర్హులని పేర్కొన్నారు. అలాగే 2023-24 విద్యా సంవత్సరంలో 60 శాతం మార్కులు సాధించి ఉండాలని, మార్కుల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 5 శాతం రాయితీ ఉంటుందని వివరించారు. ప్రతి తరగతి నుంచి పది మంది విద్యార్థులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. అర్హత సాధించిన విద్యార్థులకు నెలకు రూ. 500 చొప్పున ఏడాదికి రూ. 6వేలు ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లాలోని అన్నీ పోస్టాఫీసులలో సంప్రదించాలన్నారు.

సర్దుబాటు బదిలీలను రద్దుచేయాలి

ఒంగోలు(విద్య), ఆగస్టు 23 : కనిగిరి మండల పరిధిలో జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటులో అనేక అక్రమాలు జరిగాయని, వెంటనే ఆ బదిలీలను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాకా జనార్దన్‌రెడ్డి, డి. శ్రీనివాసులులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్‌చేశారు. సర్దుబాటులో ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 23 : ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థికి రూ. 30వేల ఆర్థిక సహాయాన్ని ఆచార్య రంగా కిసాన్ సంస్థ అధ్యక్షుడు ఆళ్ల వెంకటేశ్వరరావు పంపారు. కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీతలో మూడో సంవత్సరం చదువుతున్న గుత్తా అపర్ణనాథ్‌కు రూ. 30వేలను ఆన్‌లైన్‌లో రంగా కిసాన్ సంస్థ ద్వారా పంపించారు. ఆ విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలని అభిలషించారు.

అవీ..ఇవీ..

సమాజ అభివృద్ధికి సైన్స్ దోహదం



మాట్లాడుతున్న ఎంఈవో నాగేంద్రవదన్

జరుగుమల్లి (కొండపి), ఆగస్టు 23 : సమాజ అభివృద్ధికి సైన్స్ ఎంతగానో దోహదం చేస్తున్నదని ఎంఈవో బి.నాగేంద్రవదన్ అన్నా రు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా జరుగుమల్లిలోని జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతరిక్ష రహస్యాలను యువశాస్త్ర వేత్తలు ఛేదించి నూతన ఆవిష్కరణలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి చూపి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. సమావేశంలో స్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం జయంత్‌బాబు, ఉపాధ్యాయులు బి.సుధాకర్‌రావు, ఎన్.టి.ప్రసాద్, బి.నరసింగరావు, విజయభాస్కరరావు, కొండలరాయుడు, కోటేశ్వరరావు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వి.బ్రహ్మానాయుడు పాల్గొన్నారు.

వయనాడ్ బాధితులకు చేయూత



వయనాడ్ కలెక్టర్‌కు చెక్కును అందజేస్తున్న మాలతి

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 23 : కేరళలోని వయనాడ్‌లోని సంభవించిన విపత్తులపై స్పందించిన ఒంగోలుకు చెందిన ఇన్నర్ వీల్ క్లబ్ చేయూతనిచ్చింది. క్లబ్ ఆధ్వర్యంలో సేకరించిన రూ. 2లక్షలను వయనాడ్ బాధితులకు విరాళంగా అందజేసింది. వయనాడ్ వెళ్లి అక్కడి కలెక్టర్ మేఘశ్రీని క్లబ్ ప్రెసిడెంట్ చెన్నుపాటి మాలతి కలిసి స్వయంగా అందజేశారు. క్లబ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించిన సభ్యులు డాక్టర్ హిమశిల్ప, సెక్రెటరీ సత్యవేణి, కోశాధికారి జి. సునీత, షైమ, తదితరులను వైనాడ్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలి

మద్దిపాడు,ఆగస్టు 23:మండలంలోని నందిపాడు, ఇనమనమెళ్లూరు, రాచవారిపాలెం గ్రామాలకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని బ్రాహ్మణ సంఘ నాయకులు జొన్నపట్ల శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. బస్సులు లేక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో ఆయా గ్రామాలకు రెండు ట్రిప్పులు బస్సు వచ్చేదన్నారు. ప్రస్తుతం ఆ గ్రామాలకు బస్సు సౌకర్యం లేనందున ప్రజలు ఆటోలను ఆశ్రయిస్తున్నారని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.

30న ఒంగోలులో 5కే రన్

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 23 : హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలతో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, స్పోర్ట్స్ అథారిటీ, రెడ్ రిబ్బన్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన ఉదయం 6గంటలకు కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రగతి భవన్ వరకు పరుగు పందెం (మారథాన్) నిర్వహిస్తున్నట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ కంట్రోల్ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17 సంవత్సరాల వయస్సు నుంచి 25 సంవత్సరాల వయస్సు లోపు వారు ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు.

నిప్పట్లపాడులో కనులపండువగా ప్రతిష్ఠామహోత్సవం

చీమకుర్తి,ఆగస్టు 23: మండలంలోని నిప్పట్లపాడు గ్రామంలో ప్రతిష్ఠామహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. నాభిశిలా ప్రతిష్ఠ, పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. పూర్ణాహుతి, మహకుంభాభిషేకం,విశేషపూజలు జరిపారు. రాత్రికి కోలాట ప్రదర్శన నిర్వహించారు.

నీట్ పీజీలో ప్రతిభచాటిన ఒంగోలు విద్యార్థిని



బోడాల ప్రీతి

(ఒంగోలు, ఆంధ్రజ్యోతి)

ఆల్ ఇండియా నీట్ పీజీ ఫలితాల్లో ఒంగోలు విద్యార్థిని బోడాల ప్రీతి ప్రతిభ చాటారు. నీట్ పీజీ ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. స్థానిక మంగమూరు రోడ్డులోని విలేకరుల కాలనీకి చెందిన జర్నలిస్ట్ రాఘవరావు, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు విజయనిర్మల దంపతుల కుమార్తె ప్రీతి ఆల్ ఇండియా స్థాయిలో 994 ర్యాంక్‌ను సాధించారు. ఆమెకు 99.55 పర్సంటైల్ వచ్చింది.

ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

WANTED
■ రాధాకృష్ణ మందిరం, పాపరాజుతోట, చీరాల గుడిలో అర్చకులు కావలయును. ఆచార్యులుగాని, బ్రాహ్మణులుగాని కావలయును, గృహవసతి కలదు. సంప్రదించవలసిన నెంబర్: 944126990, 8008434383.
AJO-190410

WANTED
■ RBL బ్యాంక్, ఒంగోలు నందు పని చేయుటకు (DRA సర్టిఫికేట్ గల) కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతము. సంప్ర॥ సెల్: 9248592495
AJO-200059

WANTED
■ నెలవారి జీతము పద్ధతిలో ఉద్యోగ అవకాశములు కలవు. ఆసక్తిగలవారు పూర్తి వివరములకు మధుశ్రీ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలు. సెల్: 9490469703
AJO-200060

WANTED
■ 6 నుండి 9వ తరగతి వరకు బయాలజి బోధించుటకు ఆడ / మగ టీచర్ కావలెను. హాస్టల్ వసతి కలదు. హాస్టల్‌లో వంట మనిషి, హెల్పర్ కావలెను. సెల్: 9000845433.
AJO-190359

WANTED
■ ఒంగోలు సమతానగర్‌లోని శ్రీ గాయత్రి గ్రామర్ స్కూల్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ టీచర్ కావలెను. సంప్రదించండి. సెల్: 9014404155
AJO-295

WANTED
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k. Ph: 9160900024, 9640400073
AJH-16356

DISTANCE EDUCATION
■ గీతం డిగ్రీ కాలేజ్, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఆథరైజ్డ్ స్టడీ సెంటర్ నందు B.A, BBA, B.Com, B.Lisc, MA(ALL), M.Com, MHRM, MSW కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఒంగోలు. సెల్: 98491 24970.
AJO-200101

PLOT FOR SALE
■ CRDA approved Chodavaram, Vijayawada gated layout Plots, 15 minutes from Benz Circle beautiful location between Krishna River & KEB Canal. M-9948099840, 9866602266
AJH-98269

BUSINESS
■ వాలంటీర్స్ Male & Females కి శుభవార్త నెలకు లక్ష రూపాయలకు పైగా 1 సం.లో 25 లక్షల నుండి 50 లక్షల వరకు సంపాదించుకొనే అద్భుత అవకాశం విజయ శాండల్ ఫుడ్ ప్రొడక్ట్స్ సం.99497 96940
AJB -194846

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఒంగోలు నగరపాలక సంస్థ

హెచ్చరిక

E-Office No : 547209/2024/G1 ది. 22-08-2024

ఒంగోలు నగర ప్రజలకు తెలియజేయడమేమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరచిన స్థలము / ప్లాట్లు ఎటువంటి అనుమతులూ లేకుండా అనధికారముగా లే అవుట్లు వేసియున్నారు.

క్ర. సం	అనధికార లేఅవుట్ పేరు	విస్తీర్ణం (ఎకరాలలో)	సర్వే నెంబరు	గ్రామము	మండలము
1	-	4.50	394/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
2	-	3.52	394/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
3	-	2.50	394/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
4	-	0.5	397/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
5	-	0.66	397/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
6	-	0.60	397/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
7	-	5.60	400/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
8	-	8.00	400/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
9	-	2.50	401/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
10	-	3.00	402/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
11	-	21.00	390/P, 391/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
12	-	2.70	391/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
13	-	1.50	390/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
14	-	2.30	390/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
15	-	0.75	390/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
16	-	2.50	405/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
17	-	1.50	405/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
18	-	6.80	405/P, 413/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
19	-	3.20	418/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
20	-	2.80	414/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
21	-	1.00	438/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
22	-	12.00	255/P, 256/P 258/P, 259/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
23	-	4.20	250/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
24	-	6.00	217/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
25	-	2.20	371/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
26	-	5.00	367/P, 368/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
27	-	4.00	286/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
28	-	4.00	272/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
29	-	3.00	265/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
30	-	14.00	224/P, 226/P, 227/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
31	-	2.85	189/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
32	-	4.50	188/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
33	-	3.00	191/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
34	-	2.20	191/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
35	-	1.12	191/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
36	-	1.80	191/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
37	-	2.30	191/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
38	-	3.30	188/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
39	-	1.70	188/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
40	-	1.40	188/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
41	-	7.10	164/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
42	-	1.00	164/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
43	-	4.20	164/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
44	-	5.00	160/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
45	-	18.50	166/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
46	-	9.00	167/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
47	-	5.60	160/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
48	-	3.20	169/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
49	-	1.40	175/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
50	-	9.5	166/P, 174/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
51	-	2.00	173/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
52	-	2.40	173/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
53	-	2.00	172/P, 173/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
54	-	1.80	172/P, 173/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
55	-	5.60	267/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
56	-	1.40	173/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
57	-	4.60	163/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
58	-	1.30	163/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
59	-	2.80	199/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
60	-	3.30	199/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
61	-	3.50	197/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
62	-	0.80	196/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
63	-	2.00	200/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
64	-	4.50	200P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
65	-	1.80	137/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
66	-	16.00	137/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
67	-	18.00	137/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
68	-	17.00	138/P, 140/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
69	-	7.00	138/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
70	-	14.50	136/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
71	-	0.50	204/P,	పేర్నమిట్ట	సంతనూతలపాడు
72	-	0.60	136/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
73	-	9.50	137/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
74	-	13.50	133	పేర్నమిట్ట	సంతనూతలపాడు
75	-	6.00	135/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
76	-	1.40	128/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
77	-	4.20	202/P, 203/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
78	-	5.00	202/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
79	-	6.80	204/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
80	-	25.50	204/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
81	-	0.80	202/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
82	-	5.80	203	పేర్నమిట్ట	సంతనూతలపాడు
83	-	16	212/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
84	-	16	212/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
85	-	4.60	212/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
86	-	2.30	205/P, 206/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
87	-	4.70	206/P, 207/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
88	-	0.70	205/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
89	-	0.60	205/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
90	-	7.80	205/P, 207/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
91	-	1.50	207/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
92	-	0.70	205/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
93	-	8.50	208/P, 209/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
94	-	1.20	208/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
95	-	0.50	415/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
96	-	4.50	166/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
97	-	2.50	232/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
98	-	10.00	239/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
99	-	1.80	186/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
100	-	5.50	185/P, 187/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
101	-	3.20	183/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
102	-	4.00	185/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
103	-	5.00	187	పేర్నమిట్ట	సంతనూతలపాడు
104	-	3.90	594/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
105	-	2.50	594/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
106	-	3.50	594/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
107	-	0.90	590/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
108	-	7.00	587/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
109	-	3.50	577/P, 578/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
110	-	17.00	578/P, 582/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
111	-	2.50	586/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
112	-	1.50	586/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
113	-	2.60	586/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
114	-	2.30	593/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
115	-	2.50	593/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
116	-	17.00	583/P, 585/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
117	-	10.50	584/P, 598/P, 596/P, 597/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
118	-	15.50	596/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
119	-	2.10	581/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
120	-	3.00	581/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
121	-	6.10	581/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
122	-	5.50	577/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
123	-	0.70	578/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
124	-	1.80	510/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
125	-	0.90	571/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
126	-	7.50	567/P, 569/P, 570/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
127	-	1.50	511/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
128	-	2.20	526/P, 527	పేర్నమిట్ట	సంతనూతలపాడు
129	-	0.70	28/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
130	-	4.30	60/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
131	-	14.50	28/P, 29/P 68/P, 69/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
132	-	1.00	28/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
133	-	2.80	55/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
134	-	6.50	57/P, 58/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
135	-	10.00	59	పేర్నమిట్ట	సంతనూతలపాడు
136	-	1.30	61/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
137	-	3.00	67/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
138	-	10.20	98/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
139	-	5.00	78/P, 81/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
140	-	1.50	79/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
141	-	1.20	93/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
142	-	22.00	94/P, 95/P,104/P, 106/P, 108/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
143	-	7.50	114/P, 115/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
144	-	10.50	114/P, 115/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
145	-	1.00	154/P	ఒంగోలు	ఒంగోలు
146	-	0.40	155/P	ఒంగోలు	ఒంగోలు
147	-	1.70	150/P	ఒంగోలు	ఒంగోలు
148	-	1.20	158/P	ఒంగోలు	ఒంగోలు
149	-	5.00	224/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
150	-	5.00	224/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
151	-	7.10	224/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
152	-	17.00	213/P, 216/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
152	-	17.00	213/P, 216/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
153	-	6.00	213/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
154	-	7.00	209/P 213/P, 214/P 219/P, 220/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
155	-	5.50	215/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
156	-	26.00	218/P, 221/P, 222/P, 223/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
157	-	3.50	237/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
158	-	8.00	208/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
159	-	1.60	237/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
160	-	30.00	237/P, 238/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
161	-	1.56	237/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
162	-	1.20	238/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
163	-	24.50	245, 246, 247, 248	ముక్తినూతలపాడు	ఒంగోలు
164	-	1.60	244/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
165	-	6.00	240, 243	ముక్తినూతలపాడు	ఒంగోలు
166	-	8.60	249/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
167	-	1.60	249/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
168	-	11.00	249/P, 250	ముక్తినూతలపాడు	ఒంగోలు
169	-	2.20	252/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
170	-	25.00	253	ముక్తినూతలపాడు	ఒంగోలు
171	-	5.00	261	ముక్తినూతలపాడు	ఒంగోలు
172	-	2.00	263	ముక్తినూతలపాడు	ఒంగోలు
173	-	3.50	266/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
174	-	2.20	273/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
175	-	1.20	237/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
176	-	6.00	194/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
177	-	22.00	191, 193/P, 194	ముక్తినూతలపాడు	ఒంగోలు
178	-	10.50	200/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
179	-	1.60	202/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
180	-	13.20	139/P, 140/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
181	-	17.30	141/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
182	-	4.00	143/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
183	-	10.20	144/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
184	-	11.00	204	ముక్తినూతలపాడు	ఒంగోలు
185	-	15.00	205/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
186	-	5.50	205/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
187	-	15.20	211/P, 212/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
188	-	4.2	209/P, 210/P, 214/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
189	-	2.80	237/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
190	-	3.20	249/P, 268	ముక్తినూతలపాడు	ఒంగోలు
191	-	1.20	274/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
192	-	10.00	295/P, 296, 297	త్రోవగుంట	ఒంగోలు
193	-	12.50	313/P, 316/P 317/P, 318/P 320/P, 321/P, 322/P	త్రోవగుంట	ఒంగోలు
194	-	3.30	319	త్రోవగుంట	ఒంగోలు
195	-	3.00	276/P	త్రోవగుంట	ఒంగోలు
196	-	9.00	375/P, 376/P 377/P	త్రోవగుంట	ఒంగోలు
197	-	4.00	379/P	త్రోవగుంట	ఒంగోలు
198	-	0.80	142/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
199	-	1.80	130/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
200	-	3.20	124/P, 129/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
201	-	1.50	122/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
202	-	6.20	287/P, 289/P	కొప్పోలు	ఒంగోలు
203	-	2.80	267/A P	కొప్పోలు	ఒంగోలు
204	-	5.00	301/P	కొప్పోలు	ఒంగోలు
205	-	7.00	299/P	కొప్పోలు	ఒంగోలు
206	-	1.00	62/P	గుడిమెళ్లపాడు	ఒంగోలు
207	-	4.80	185/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
208	-	10.00	183/P, 185/P 178/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
209	-	2.50	162/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
210	-	9.00	183/P, 184/P 186/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
211	-	7.00	183/P, 184/P, 187/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
212	-	5.00	182/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
213	-	13.00	124, 125 126/P	ఒంగోలు	ఒంగోలు
214	-	3.00	123/P,126/P	ఒంగోలు	ఒంగోలు
215	-	5.00	163/P,164/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
216	-	8.00	163, 177, 179/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
217	-	4.00	392/P,393/P, 394/P	త్రోవగుంట	ఒంగోలు
218	-	1.63	150/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
219	-	2.70	150/P, 151/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
220	-	1.00	162/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
221	-	7.00	162/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
222	-	1.20	161/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
223	-	3.30	160/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
224	-	3.30	153/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
225	-	2.20	389/P, 390/P 391/P	త్రోవగుంట	ఒంగోలు
226	-	1.00	148/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
227	-	2.50	160/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
228	-	0.56	158/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
229	-	4.30	83/P, 84/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
230	-	1.00	115/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
231	-	2.00	94/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
232	-	2.20	94/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
233	-	0.70	305/P	కొప్పోలు	ఒంగోలు
234	-	0.80	307/ A P	ముక్తినూతలపాడు	ఒంగోలు
235	-	1.30	64/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
236	-	0.30	44/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
237	-	9.20	119/P, 126/P	ఒంగోలు	ఒంగోలు
238	-	1.50	126/P	ఒంగోలు	ఒంగోలు
239	-	1.00	128/P, 129/P	ఒంగోలు	ఒంగోలు
240	-	6.00	186/P, 187/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
241	-	18.50	60/P, 61/P, 62/P	ఒంగోలు	ఒంగోలు
242	-	7.00	58/P	ఒంగోలు	ఒంగోలు
243	-	6.00	55/P	ఒంగోలు	ఒంగోలు
244	-	4.20	56/P	ఒంగోలు	ఒంగోలు
245	-	5.00	57/P	ఒంగోలు	ఒంగోలు
246	-	10.00	47/P, 48/P, 49/P	ఒంగోలు	ఒంగోలు
247	-	3.50	10/P	ఒంగోలు	ఒంగోలు
248	-	7.00	7/P	ఒంగోలు	ఒంగోలు
249	-	1.20	8/P	ఒంగోలు	ఒంగోలు
250	-	1.00	8/P	ఒంగోలు	ఒంగోలు
251	-	4.30	301/P, 303/P	కొప్పోలు	ఒంగోలు
252	-	2.00	301/P	కొప్పోలు	ఒంగోలు
253	-	6.00	1/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
254	-	14	1/P, 2/P, 4/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
255	-	4.00	1/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
256	-	3.30	5/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
257	-	1.00	6/P, 30/P, 32/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
258	-	2.00	42/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
259	-	23.00	16/P, 17/P, 18/P 19/P, 21/P, 22/P, 23/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
260	-	2.00	15/P, 16/P, 17/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
261	-	2.00	14/P, 27/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
262	-	7.00	13/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
263	-	1.00	14/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
264	-	1.50	8/P	ముక్తినూతలపాడు	ఒంగోలు
265	-	0.35	45/P	ఒంగోలు	ఒంగోలు
266	-	1.60	52/P	ఒంగోలు	ఒంగోలు
267	-	8.00	46/P, 47/P	ఒంగోలు	ఒంగోలు
268	-	5.00	118/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
269	-	4.00	123/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
270	-	14.00	142/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
271	-	3.50	159/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
272	-	9.00	143/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
273	-	19.00	152/P, 153/P, 154/P, 158/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
274	-	2.00	153/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
275	-	11.00	151/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
276	-	14.00	153/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
277	-	25.00	149/P, 150/P,	పేర్నమిట్ట	సంతనూతలపాడు
278	-	5.00	262/P	ఒంగోలు	ఒంగోలు
279	-	21.00	154/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
280	-	35.00	156/P, 157/P 158/P, 170/P, 171/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
281	-	10.00	172/P	పేర్నమిట్ట	సంతనూతలపాడు
282	-	60.00	191/P, 192/P, 193/P 195/P, 196/P, 197/P, 202/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
283	-	6.00	203/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
284	-	15.00	198/P, 199/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
285	-	4.00	208/P, 210/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
286	-	16.50	236/P, 237/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
287	-	70.00	180/P, 181/P, 189/P 212/P, 213/P, 230/P, 233/P, 234/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
288	-	40.00	171/P, 172/P, 175/P 176/P, 177/P, 178/P, 179/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
289	-	38.00	213/P, 216/P, 217/P 222/P, 224/P, 225/P, 228/P, 229/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
290	-	1.50	182/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
291	-	35.00	5,6,7,9	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
292	-	35.00	2/P, 6/P, 7/P 10/P, 11/P, 12/P 13/P, 14/P, 15/P 16/P, 17/P, 18/P, 19/P, 21/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
293	-	24.00	30/P, 31/P, 32/P 33/P, 111/P, 112/P 113/P, 114/P, 115/P 116/P, 122/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
294	-	5.00	22/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
295	-	12.00	22/P, 24/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
296	-	8.00	25/P, 122/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
297	-	5.00	108/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
298	-	3.50	107/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
299	-	6.00	117/P,	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
300	-	22.00	118/P, 122/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
301	-	2.50	118/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
302	-	3.50	119/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
303	-	7.00	122/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
304	-	15.00	83/P	పెళ్ళూరు	ఒంగోలు
305	-	5.00	159/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
306	-	0.60	160/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
307	-	7.20	161/P, 164/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
308	-	1.50	163/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
309	-	1.50	162/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
310	-	5.00	2/P, 3/P	వెంగముక్కపాలెం	ఒంగోలు
311	-	0.80	206/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
312	-	2.00	124/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
313	-	2.00	130/P	కొత్తమామిడిపాలెం	ఒంగోలు
314	-	3.50	70/P	వెంగముక్కపాలెం	ఒంగోలు
315	-	2.00	87/P	వెంగముక్కపాలెం	ఒంగోలు
316	-	3.50	87/P	వెంగముక్కపాలెం	ఒంగోలు
317	-	1.50	87/P	వెంగముక్కపాలెం	ఒంగోలు
318	-	1.50	90/P	వెంగముక్కపాలెం	ఒంగోలు
319	-	6.00	206/P, 207/P	పెళ్ళూరు	ఒంగోలు
పామూరు, ఆగస్టు 23 : ముస్లిం మైనార్టీలకు చెందిన వక్ఫ్ బోర్డు భూములపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో తీసుకొచ్చిన చట్టసవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాష డిమాండ్ చేశారు. శుక్రవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఖాజీ ఖాదర్‌బాషా, ఇమామ్ కరిముల్లా, వార్డు మెంబర్లు షేక్ ఇస్మాయిల్, మస్తాన్, హాజీగౌస్, సలీం, దర్భేష్ ఖాజారహంతుల్లా, రియాజ్, అల్లబక్ష్, మాల్యాద్రి పాల్గొన్నారు.

మంగినపూడి శివాలయంలో చోరీకి యత్నం

గ్రామస్థుల రాకతో పరారైన దొంగలు

దొనకొండ, ఆగస్టు 23 : మండలంలోని మంగినపూడి గ్రామ శివాలయంలో గుర్తు తెలియని దొంగలు చోరీయత్నానికి పాల్పడిన సంఘటన గురువారంరాత్రి జరిగింది. అందిన వివరాల మేరకు... గుర్తు తెలియని ఇరువురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై శివాలయం వద్దకు వచ్చి గుడి లోనికి వెళ్లారు. అంతలో అటువైపు వచ్చిన గ్రామస్థులు వారిని చూసి మరికొందరికి సమాచారమిచ్చారు. అందరూ వస్తుండడాన్ని గమనించిన దొంగలు చీకట్లో చిల్లచెట్ల వైపు పరుగులు తీశారు. వెంబడించినా దొరకలేదు. సమాచారం అందుకున్న ఎస్సై విజయ్‌కుమార్ తన సిబ్బందితో శివాలయం వద్ద వెళ్లి పరిశీలించగా దొంగలు వదిలివెళ్లిన సంచిలో పూలు, టెంకాయలు, పాల ప్యాకెట్, కుంకుమ, స్క్రూడ్రైవర్లు, సుత్తి, ఇనుప వస్తువులు ఉన్నాయి. వీటితో పాటు ద్విచక్ర వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని ఎస్సై విజయ్‌కుమార్ చెప్పారు.

నేడు మారెళ్లకు మంత్రి గొట్టిపాటి రాక

ముండ్లమూరు, ఆగస్టు 23 : మండలంలోని మారెళ్ల గ్రామంలో సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం ఉదయం వస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
శనివారం 24 ఆగస్టు 2024





వేమూరు గ్రామ సభలో ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



పల్లెలకు.. పూర్వ వైభవం



రేపల్లె: ధూళిపూడిలో గ్రామసభలో మాట్లాడుతున్న రెవెన్యూ స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్



కొల్లిపర: వల్లభాపురం గ్రామ సభలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్



బాపట్ల: మక్కెనవారిపాలెం గ్రామసభలో వచ్చిన వినతులను పరిశీలిస్తున్న మంత్రి గొట్టిపాటి



బాపట్ల: కంకటపాలెం గ్రామంలో గ్రామసభలో మాట్లాడుతున్న బాపట్ల శాసన సభ్యుడు వేగేశన నరేంద్రవర్మ

- పంచాయతీల్లో కోలాహలంగా గ్రామసభలు
- గ్రామాల్లో సమస్యల పరిష్కారం దిశగా సభలు
- మౌలిక వసతుల కల్పనపై అభిప్రాయాల సేకరణ
- గాడి తప్పిన పాలనను చక్కదిద్దుతామన్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- పల్లె ప్రజల ఇక్కట్లను తీర్చడమే గ్రామసభల లక్ష్యమన్న అధికారులు

బాపట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. ఈ క్రమంలో తొలిగా పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయగా.. శుక్రవారం గ్రామసభలను అట్టహాసంగా నిర్వహించింది. స్వర్ణ గ్రామ పంచాయతీ, పల్లె - పల్లెకు ప్రగతి శోభ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు నిర్వహించిన గ్రామసభలు విజయవంతమయ్యా యి. పంచాయతీలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి పల్లె ప్రగతిని పాతరేయగా కూటమి ప్రభుత్వం వాటి అభివృద్ధి కోసం నడుంకట్టింది. పంచాయతీలను తిరిగి గాడిన పెట్టడంతో పాటు గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించి స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం గ్రామసభలను నిర్వహించింది. ప్రజా భాగస్వామ్యంతో వారి అభీష్టం మేరకు సమస్యలు, అవసరాలపై చర్చించడానికి ఈ గ్రామసభలు వేదికలుగా మారాయి. ఐదేళ్లలో గ్రామాల్లో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి తిరిగి పూర్వ వైభవాన్ని నెలకొల్పడానికి, సమస్యల పరిష్కారం దిశగా గ్రామసభల సాక్షిగా తొలి అడుగుపడింది. వికసిత్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా స్వర్ణ పంచాయతీల రూపకల్పనకు శ్రీకారం చుట్టింది. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా జరిగిన గ్రామసభలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ఆయా సభల్లో ప్రజలతో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూడా పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దీంతో ఆయా సభలకు పల్లె వాసుల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామల్లో చేపట్టాల్సిన పనులను తెలియజేసేందుకు ప్రజలు పోటీ పడ్డారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామ సభల్లో ప్రజల నుంచి ప్రతిపాదనలు స్వీకరించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రగతి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. గతంలో అధిక పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించేవారు కాదు. చేపట్టినా మొక్కుబడిగానే సాగేవి. అందులో ప్రజల పాత్ర శూన్యంగా ఉండేది. రాజకీయ నాయకులు వారి ఇష్టానుసారంగా వ్యవహరించే వారు. పల్లె ప్రజల ఆకాంక్షలను తెలుసుకునేవారు కాదు. ఈ సారి జిల్లా వ్యాప్తంగా జరిగిన గ్రామసభల తీరే వేరు. ప్రజలతో ప్రజాప్రతినిధులు, అధికారులు మమేకమయ్యే విధానాన్ని కూటమి ప్రభుత్వం గ్రామసభల ద్వారా అమలు చేసి చూసింది. గ్రామాల్లో సమస్యలతో పాటు అవసరమైన మౌలిక వసతుల గురించి స్వయంగా ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలియజేశారు. వ్యక్తిగత సౌకర్యాలు, పంచాయతీల అవసరాలు, అంతర్గత రహదారులు, మురుగు కాల్వల నిర్మాణం, నీటి సంరక్షణ చర్యలు ఉద్యాన, పట్టు పరిశ్రమ, పశువుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అనే అంశాలపై ప్రజలతో చర్చించారు. వీటి అమలుకు ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. పల్లెకు, పొలాలకు అవసరమైన పనులకు గ్రామసభల్లో గ్రామీణులు చర్చించి ఆమోదం తెలిపారు. వ్యవసాయ పనులను ఉపాధి హామీ పనులకు అనుసందానం చేసే ప్రక్రియలో భాగంగా తొలి అడుగు గ్రామసభల వేదికగా పడడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామసభలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, జిల్లా నీటియాజమాన్య సంస్థ తదితర శాఖలు సంయుక్తంగా నిర్వహించాయి. ప్రధానంగా నాలుగు అంశాలతో గ్రామాభివృద్ధికి సరికొత్త కార్యచరణని రూపొందించారు. ప్రతీ ఇంటికి విద్యుత్, కుళాయి కనెక్షన్లు, వంటగ్యాస్, వ్యక్తిగత మరుగుదొడ్డి సదుపాయం ఉండేలా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామసభల్లో స్పష్టం చేశారు.



కొత్తపేట పంచాయతీ గ్రామసభలో మాట్లాడుతున్న చీరాల ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య



మార్టూరు మండల పరిధిలోని ఇసుకదర్శి గ్రామసభలో సమస్యలను వింటున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

గ్రామాల అభివృద్ధికి కార్యాచరణ

మంత్రులు అనగాని, గొట్టిపాటి

బాపట్ల జిల్లా వ్యాప్తంగా 459 గ్రామ పంచాయతీలలో ఏకకాలంలో గ్రామసభలు నిర్వహించారు. ఆయా సభల్లో పల్లె ప్రజల ఇక్కట్లు చెప్పుకునేందుకు బారులు తీరారు. గ్రామాల అభివృద్ధికి ఈ సభల సాక్షిగా కార్యాచరణ రూపొందించారు. విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, టాయిలెట్ సదుపాయం, వంటగ్యాస్ వంటి అంశాలపై చర్చించారు. ఇవే కాకుండా కాల్వల బాగు, అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థ, సీసీరోడ్లు, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, ఇంకుడుగుంతలు తదితర అంశాలపై గ్రామసభల్లో ప్రస్తావించారు. మౌలిక వసతుల కల్పనకు దశల వారీగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని పల్లె ప్రజలకు భరోసా ఇచ్చారు. నగరం మండలం ధూళిపూడిలో జరిగిన గ్రామసభలో మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటమురళి పాల్గొని ప్రసంగించారు. గ్రామసభలు వేదికగా గ్రామాల్లోని సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఎంపీ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సర్పంచ్‌లకు తగిన గౌరవం ఇచ్చి పంచాయతీలను పురోగమన బాట పట్టించడమే సభల ఉద్దేశమన్నారు. సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఐదేళ్లుగా గాడితప్పిన పంచాయతీలను తిరిగి గాడినపెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి తెలిపారు. మార్టూరు, ఇసుకదర్శి గ్రామసభల్లో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. పల్లెపల్లెకు ప్రగతి శోభే ధ్యేయంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గడచిన ఐదేళ్లలో గ్రామాల్లో అభివృద్ధి మచ్చుకైనా కన్పించలేదని కూటమి ప్రభుత్వం మొదటి నుంచి మొదలుపెట్టాల్సిన అవసరం ఏర్పడిందని వేమూరు గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు చెప్పారు. ప్రజలకు తాగునీరు అందించడంతో పాటు రైతుల వెతలు తీర్చడమే ప్రధాన అజెండాగా సభలను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చీరాల ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని కావూరివారిపాలెం, పిట్టువారిపాలెం, కొత్తపేట గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. పంచాయతీలకు గత వైభవం కల్పించే దిశగా ప్రభుత్వం వేసిన తొలి అడుగే గ్రామసభలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. బాపట్ల మండలం కంకటపాలెం సభలో ఆయన పాల్గొన్నారు.



అమృతలూరు గ్రామ సభలో మాట్లాడుతున్న బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్



దుగ్గిరాల: రేవేంద్రపాడు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

అమరావతి రైలుకు.. తొలి అడుగు



- రాజధాని రైలుమార్గానికి రూ.50.01 కోట్లు
- ఈ ఏడాది బడ్జెట్‌లో తొలిగా నిధులు కేటాయింపు
- గుంతకల్లు డబ్లింగ్‌కు రూ.480 కోట్లు, బీబీనగర్‌కు రూ.220 కోట్లు
- మోటుమర్రి - విష్ణుపురం డబ్లింగ్‌కు కూడా నిధులు
- గుంటూరు డివిజన్ పరిధిలోని ప్రాజెక్టులకు రూ.1100 కోట్లకుపైగా నిధులు
- రైల్వే పింక్‌బుక్‌లో వెలుగుచూసిన కేంద్ర బడ్జెట్ కేటాయింపులు

గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): అమరావతి రైలు మార్గానికి తొలి అడుగుపడింది. గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురైన రాజధాని రైలు మార్గానికి కూటమి ప్రభుత్వంలో తొలి ఏడాదిలోనే నిధులు కేటాయింపు జరిగింది. తొలిసారిగా రూ.50.01 కోట్ల నిధులను కేటాయించడంతో సాధ్యమైనంత త్వరలోనే పనులు ప్రారంభమౌతాయని పలువురు భావిస్తున్నారు. అమరావతి రైలుతో పాటు గుంటూరు రైల్వే డివిజన్‌కి సంబంధించి కొత్త ప్రాజెక్టులు, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న వాటిని మరింత ముందుకు తీసుకెళ్లేలా కేంద్రం నిధుల కేటాయింపు జరిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని ప్రాజెక్టులకు రూ.1100 కోట్లకు పైగా నిధులు కేటాయించడంపై రైల్వే వర్గాలతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నెల తర్వాత రైల్వే కేటాయింపులకు సంబంధించిన పింక్‌బుక్ ఎట్టకేలకు రైల్వేపోర్టల్‌లో అందుబాటులోకి రావడంతో ఈ అంశాలు వెలుగుచూశాయి. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వాలు(డబుల్ ఇంజిన్ సర్కార్) కావడంతో ఏపీకి బడ్జెట్ కేటాయింపుల్లో మరింత ప్రాధాన్యం ఇచ్చినట్లు తేలింది. సీఎం చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీల ప్రయత్నాలు ఫలించినట్లు అర్థమవుతోంది. ఇంచుమించు ఏడు, ఎనిమిదేళ్ల క్రితం అమరావతి రాజధాని నూతన రైలుమార్గానికి పింక్‌బుక్‌లో చోటు దక్కింది. ఆ తర్వాత తొలిగా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించి కేంద్రం ఉదారతను చాటుకున్నది. మరికొన్ని ప్రాజెక్టులకు కూడా భారీగానే నిధులు కేటాయించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతున్నది.

106 కిమీ పొడవున..

అమరావతి రాజధానికి రైలుమార్గం ఉంటే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని 2014-19 మధ్యనే టీడీపీ ప్రభుత్వం ఆలోచన చేసింది. అప్పట్లో కేంద్రంలో ఉన్న ఎన్‌డీఏ-1 ప్రభుత్వంతో మాట్లాడి ప్రాజెక్టుని మంజూరు చేయించింది. ఈ రైలుమార్గం మొత్తం పొడవు 106 కిలోమీటర్లు. ఇందులో ఒక సెక్షన్ ఎర్రుపాలెం - నంబూరు మధ్య 55.8 కిలోమీటర్ల పొడవు, రెండోది అమరావతి - పెదకూరపాడు 24.5 కిలోమీటర్లు, మూడోది సత్తెనపల్లి - నరసరావుపేట 25 కిలోమీటర్ల పొడవునా డీపీఆర్ కూడా ఆమోదించారు. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.2679.59 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ రైలుమార్గానికి అవసరమయ్యే భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇవ్వాలి. అయితే ఎన్‌డీఏ-1 చివరలో బీజేపీ, టీడీపీకి మధ్య అభిప్రాయబేదాలతో ప్రాజెక్టు ముందుకు కదలలేదు. ఆ తర్వాత అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం అసలు ఈ ప్రాజెక్టు ప్రస్తావన అనేది ఐదేళ్లలో తీసుకురాలేదు. దాంతో ఏటా కేంద్ర బడ్జెట్‌లో మొక్కుబడిగా రూ.లక్ష మాత్రమే కేటాయిస్తూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఎన్‌డీఏ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడటం, అందులో టీడీపీ భాగస్వామ్యం కావడంతో అమరావతి రైలుమార్గానికి మళ్లీ మంచి రోజులొచ్చాయి.

డబ్లింగ్‌లకు నిధులే నిధులు..

ఇక నిర్మాణంలో ఉన్న నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలుమార్గం పనులను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. ఎస్ ఫండ్ కింద రూ.250 కోట్లు, కేపిటల్ ఫండ్ కింద రూ.60 కోట్లు కలిపి మొత్తం రూ.310 కోట్లు కేటాయించింది. గుంటూరు - గుంతకల్లు డబ్లింగ్‌లో కీలకమైన నల్లమడ అటవీ ప్రాంతంలో పనులు చేపట్టాల్సి ఉన్నది. ఇందుకు ఖర్చు కూడా ఎక్కువ కానుండటంతో ఏకంగా ఈ బడ్జెట్‌లో రూ.480 కోట్లు కేటాయింపులు జరిపింది. రద్దీ మార్గాల్లో ఒకటిగా మారిన గుంటూరు - బీబీనగర్ డబ్లింగ్ కోసం ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకి రూ.220 కోట్లు కేటాయించింది. విష్ణుపురం బైపాసు రైలుమార్గానికి రూ.20 కోట్లు, మోటుమర్రి - విష్ణుపురం డబ్లింగ్ ప్రాజెక్టుకి రూ.50 కోట్లు కేటాయించింది. 88 కిలోమీటర్ల పొడవునా నిర్మించనున్న ఈ రైలుమార్గంలో మోటుమర్రి వద్ద రైల్ ఓవర్ రైలు బ్రిడ్జిని కూడా నిర్మిస్తారు. అలానే గుంటూరు యార్డులో మళ్లీ ట్రాకింగ్ కనెక్టివిటీ పనుల నిమిత్తం మరో రూ.50 కోట్లు కేటాయించింది.

ఆర్టీసీ బలోపేతానికి కృషి

- నిర్వీర్యం చేసి నష్టాల్లోకి నెట్టిన వైసీపీ
- త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ఇంద్ర ఏసీ బస్సులను ప్రారంభించిన మంత్రి అనగాని

రేపల్లె, ఆగస్టు 23: ఆర్టీసీని జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసి నష్టాల ఊబిలోకి నెట్టివేసిందని, అలాంటి సంస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేపల్లె ఆర్టీసీ డిపోలో ఇంద్ర ఏసీ బస్సులను శుక్రవారం మంత్రి, బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారం చేపట్టిన 70 రోజుల్లోనే సుమారు 300పైగా కొత్త బస్సులను తాము తీసుకువచ్చామన్నారు. ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపే దిశగా, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణసౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క కొత్త బస్సును కూడా తెచ్చిన దాఖలా లేదన్నారు. రేపల్లె నుంచి హైదరాబాద్‌కు రెండు ఇంద్ర ఏసీ బస్సులను ప్రయాణికుల సౌకర్యార్థం ప్రారంభించామన్నారు. మరోరెండు హైటెక్ బస్సులు, నాలుగు ఆర్డనరీ బస్సులు కూడా డిపోకు రానున్నాయని తెలిపారు. రేపల్లె నుంచి మచిలీపట్నానికి రైల్వేలైన్ నిర్మాణం కొరకు ఎంపీ కృష్ణప్రసాద్ కృషి చేస్తున్నారన్నారు. తద్వారా కృష్ణా-గుంటూరు-బాపట్ల-ప్రకాశం జిల్లాల ప్రజలకు సముద్రతీర ప్రాంత గ్రామాలు మత్స్య సంపద ఎగుమతికి అవకాశం కలుగుతుందన్నారు. అనంతరం మంత్రిని ఇన్‌చార్జి డీఎం రాజశేఖర్, డీపీటీవో రవికాంత్‌లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వాకా వెంకటనారాయణ, కమలాకరరావు, చిట్టిబాబు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.



ఇంద్ర బస్సులకు గుమ్మడికాయలతో హారతులిస్తున్న రెవెన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్

సబ్‌స్టేషన్ల సమీపంలో సోలార్ ప్లాంట్లు

- 12 ఎకరాల్లో ఏర్పాటు.. 3 మెగావాట్ల విద్యుదుత్పత్తి
- మక్కెనవారిపాలెం సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, ఆగస్టు 23: విద్యుత్ సబ్‌స్టేషన్ల సమీపంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెంలో శుక్రవారం జరిగిన ఉపాధి హామీ పథకం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సబ్‌స్టేషన్ల సమీపంలో 12 ఎకరాల చొప్పున భూములను ప్రభుత్వం కౌలుకు తీసుకుని సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తుందన్నారు. వీటి ద్వారా 3 మెగావాట్ల చొప్పున విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. విద్యుత్‌ను అదే సబ్‌స్టేషన్ నుంచి వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఇళ్లపై సోలార్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, మిగిలిన మొత్తాన్ని బ్యాంక్‌ల నుంచి రుణంగా ఇప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. కేరళలో ఇప్పటికే ఈ విధానం అమలు జరుగుతుందని మంత్రి చెప్పారు.



గ్రామసభలో మాట్లాడుతున్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

పోలీసుల అదుపులో అంతర్‌రాష్ట్ర దొంగ

చీరాలటౌన్, ఆగస్టు 23 : చీరాల వన్‌టౌన్ పోలీసులకు అంతర్‌రాష్ట్ర నిందితుడు పట్టుబడ్డాడు. ఈఘటన శుక్రవారం రాత్రి చీరాల గంజిపాలెం రోడ్డులో చోటుచేసుకుంది. కర్నూలుకు చెందిన నిందితుడు అక్కడి పోలీసులకు దొరకకుండా సుమారుగా పది రోజుల నుంచి నంద్యాల, అనంతపురం ప్రాంతాల్లో తప్పించుకు తిరుగుతున్నాడు. ఈక్రమంలో అనంతపురంలో ఇతనికి ఇదే తరహాలో మరో వ్యక్తి పరిచమయ్యాడు. దీంతో ఇద్దరు కలిసి చీరాల్లో దొంగతనాలకు పాల్పడేందుకు వచ్చారు. రాత్రి సమయంలో ఓ ఆటో బాడుగకు మాట్లాడుకుని రామాపురం వైపు గంజిపాలెంలో నుంచి వెళుతున్నారు. ఈసమయంలో విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న ఐడీ పార్టీ పోలీస్ రవూఫ్ కంటపడ్డారు. వీరిని వెంటనే అనుమానించిన కానిస్టేబుల్ వారిని ఆపి ఆరా తీశారు. అనుమానం కలిగి వీరి ఫొటోలు తీసి పోలీసులు రాష్ట్ర వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశాడు. వెంటనే స్పందించిన కర్నూల్ పోలీసులు ఇతను వాంటెడ్ ముద్దాయి అంటూ రెస్పాండ్ అయ్యారు. దీంతో వారిద్దరిని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే కర్నూల్ పోలీసులకు అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు


తీవ్ర గాయాలతో క్షతగాత్రుడు

కారంచేడు(పర్చూరు), అగస్టు 23: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈఘటన శుక్రవారం కారంచేడు - చీరాల రోడ్డులో చోటుచేసుకుంది. బాపట్ల మండలం కొనిజేటివారిపాలెంకు చెందిన సుబ్బారావు ద్విచక్ర వాహనంపై కారంచేడు నుండి చీరాల వెళుతున్నాడు. ఈక్రమంలో చీరాల నుంచి కారంచేడు వస్తున్న కారును ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న క్షతగాత్రుడు రోడ్డు మార్జిలో ఉన్న కాలువలో పడిపోయాడు. సమాచారం అందుకున్న కారంచేడు పోలీసులు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకొని 108 వాహనం ద్వారా క్షతగాత్రుణ్ణి చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు.

'చిరస్మరణీయుడు టంగుటూరి'


ప్రకాశం విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, ఆగస్టు 23: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిరస్మరణీయు డని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఆంధ్రకేసరి జయంతి సందర్భంగా శుక్ర వారం పేరాల బస్టాండ్ సెంటర్లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలువేసి నివాళులర్పించారు.

అద్దంకిలో..


అద్దంకిలో ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రకాశం మిత్రమండలి సభ్యులు

అద్దంకిటౌన్, ఆగస్టు 23 : టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్రకేసరి మాత్రమే కాదని భారత కేసరి అని రిటైర్డ్ ఆర్‌జేడీ డాక్టర్ యు. దేవపాలన అన్నారు. శుక్రవారం ప్రకాశం మిత్రమండలి ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంగ్లారోడ్డులోని ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌బీఐ డీజీఎం కేవీ మారుతీరావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో రాణించాలంటే క్రమశిక్షణ అత్యవసరమన్నారు. పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సందిరెడ్డి శ్రీనివాసరావు, గాడేపల్లి దివాకరదత్తు, ఇలపావులూరి శేషతల్పసాయి, వీరవల్లి సుబ్బారావు(రుద్రయ్య), అన్నమనేని వెంకట్రావు, కె.అనీలకుమారసూరి, ఊటుకూరి రామ కోటేశ్వరరావు, షేక్ మహమ్మద్ రఫీ, పాలపర్తి జ్యోతిష్మతి, భువనేశ్వరి పాల్గొన్నారు. మండలంలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గంగాధరరావు అధ్యక్షతన ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. చక్రాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎం కారుసాల వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవో-2 బి.సుధాకరరావు పాల్గొని ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఎన్టీఆర్ కాలనీలోని ఎంపీపీ స్కూల్‌లో హెచ్‌ఎం కోటా అంజమ్మ అధ్యక్షతన ప్రకాశం జయంతి వేడుకలు నిర్వహించారు.

చినగంజాంలో..

చినగంజాం, ఆగస్టు 23: కడవకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కుర్రా రామారావు ఆధ్వర్యంలో టంగుటూరి చిత్రపటానికి ఎంఈవో-2 ఎన్.కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సైన్సు ఉపాధ్యాయులు హెలన్‌రూత్, పి.కవిత ఆధ్వర్యంలో అంతరిక్ష పరిశోధన దినోత్సవాన్ని నిర్వహించారు. చినగంజాం గ్రంథాలయంలో గ్రంథపాలకులు మోహనలక్ష్మీనరసింహాచార్యులు, కడవకుదురు, మున్నంవారిపాలెం, కొత్తపాలెం, పెదగంజాం బుక్ డిపాజిట్ సెంటర్ల నిర్వాహకులు ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

డ్వామా పీడీపై కొనసాగిన విచారణ


విచారణకు హాజరైన ఉద్యోగులు

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 23 : జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) పీడీ అర్జున్‌రావు వ్యవహార శైలిపై జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ విచారణ చేశారు. కలెక్టరేట్‌లోని జేసీ చాంబర్‌లో శుక్రవారం సాయంత్రం ఈ విచారణ చేశారు. ఇటీవల క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బందిని విచారించిన జేసీ తాజాగా డ్వామా కార్యాలయంలో పనిచేసే వివిధ సెక్షన్ల అధికారులను విచారించారు. డ్వామా పీడీపై వస్తున్న ఆరోపణల గురించి జేసీ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఆయన బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఉద్యోగుల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తారు, ఎలా మాట్లాడతారు తదితర అంశాలపై ఆరా తీసినట్లు సమాచారం.

ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా ఇప్పుడు మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి.
జన్మదిన శుభాకాంక్షలు
వివాహ/షష్టిపూర్తి శుభాకాంక్షలు
విదేశీయాన / స్వదేశాగమన శుభాకాంక్షలు
లీగల్ నోటీసులు బ్యాంకు ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
మొదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి. ప్రతి ప్రకటనపై GST 5% అదనం.
ఒంగోలు : 99854 11071, 97036 18694, 99854 11483
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358
ఆంధ్రజ్యోతి దినపత్రిక కొరకు సంప్రదించండి: 9985411484

గ్రామసభల కోలాహలం

పల్లె ప్రగతికి ప్రతిన

పంచాయతీరాజ్ పునర్జీవం వైపు అడుగులు

ఉపాధి అనుసంధానంతో భారీగా పనులు

స్వర్ణ గ్రామాలే లక్ష్యం

సీఎస్‌పురంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ స్వామి

ఇతర కీలక ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం

పలు సమస్యలను ఏకరువు పెట్టిన ప్రజానీకం

> జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన గ్రామసభలు కోలాహలంగా జరిగాయి. గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో ప్రజలు ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధానంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే అవకాశం ఉన్న పనుల గుర్తింపు, గతంలో చేసిన వాటిపై సమీక్ష, తదుపరి చేయాల్సిన వర్క్‌ల ప్రాధాన్యతపై చర్చించి ప్రణాళికలు రూపొందించేలా సభలను నిర్వహించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా గత ప్రభుత్వాలు గ్రామస్థాయిలో సభలు నిర్వహించేవి. కీలక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యే వారు. అయితే ఈసారి అందుకు భిన్నంగా గ్రామసభలు సాగాయి. ఒకే రోజు జిల్లాలోని మొత్తం 727 గ్రామాల్లోనూ సభలు నిర్వహించారు. అయితే పలుచోట్ల వందల సంఖ్యలో ప్రజలు హాజరై పనులపై చర్చించడం విశేషం.


గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్

ఒంగోలు, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సర్వనాశనం చేసింది. అందులోనూ అత్యంత ప్రధానమైన గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసింది. దీనిని సరిదిద్ది ఆ వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించే లక్ష్యంతో స్వర్ణ గ్రామాల పేరుతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రత్యేక దృష్టితో ఈ కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణకు ఆదేశించారు. గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే పనులు, అలాగే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం మెటీరియల్ కోటా కింద నిధుల సాధించడమే వాటి లక్ష్యం. వివిధ వర్గాల వారికి వ్యక్తిగతంగా కూడా లబ్ధి చేకూరేలా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. తద్వారా పల్లె ప్రగతికి ఉపకరించేలా కార్యక్రమాన్ని డిజైన్ చేశారు.

పనుల గుర్తింపు ప్రధానం

మండలం యూనిట్‌గా ఎంపీడీఓల పర్యవేక్షణలో అన్ని పంచాయతీల్లోనూ ఈ సభలను నిర్వహించగా సంబంధిత శాఖల సిబ్బంది, అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. మొత్తం 87 రకాల పనులను ప్రభుత్వం ఈ జాబితాలో ఉంచగా, ఆయా గ్రామాల్లో చేపట్టాల్సినవి గుర్తించారు. కనిగిరి నియోజకవర్గంలోని సీఎస్‌పురంలో జరిగిన సభలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ స్వామి, అక్కడి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కలెక్టర్ తమీమ్ అన్సారియాలు పాల్గొన్నారు. బేస్తవారపేటలో నిర్వహించిన సభలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొనగా దరిమడుగు సభలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఒంగోలు మండలం యరజర్లలో జరిగిన సభలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, తొర్రగుడిపాడులో జరిగిన సభలో ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్‌లు పాల్గొన్నారు. అలాగే ఎర్రగొండపాలెంలో జరిగిన సభలో ఆ నియోజకవర్గ ఇన్‌చార్జీ గుడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొనగా పూరిమెట్ల, తూర్పుగంగవరం గ్రామసభల్లో టీడీపీ దర్శి ఇన్‌చార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో స్థానిక సంస్థల ప్రతినిధులు, వివిధ స్థాయి నాయకులు హాజరుకాగా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సభలు ఏర్పాటు చేశారు.

సభలో సమస్యల ప్రస్తావన

గ్రామాల అభివృద్ధి లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించి అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఇదిలాఉండగా గ్రామ సభలకు పెద్దసంఖ్యలో ప్రజలు కూడా పలు సమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తెచ్చారు. గ్రామ ఉమ్మడి సమస్యలు, అభివృద్ధి అంశాలతోపాటు వ్యక్తిగత సమస్యలను వివరించారు. ప్రధానంగా రోడ్లు, డ్రైన్లు, మరుగుదొడ్లు, తాగునీరు, ఇళ్లస్థలాలు వంటి అంశాలతోపాటు భూసమస్యలు, పెన్షన్లు ఇతర సమస్యలను సభల్లో అధికారుల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి వారు హామీ ఇచ్చారు. మొత్తం మీద చాలాకాలం తర్వాత గ్రామాల్లో ప్రజలతో ఉమ్మడిగా నిర్వహించిన ఈ సభలు కోలాహలంగా సాగాయి.

సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

దర్శి, ఆగస్టు 23 : ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చెప్పారు. మండలంలోని కొత్తపల్లిలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం అవసరమైన పనులను నిర్వహించేందుకు అధికారులకు అర్జీలు అందించాలన్నారు. ఎంపీడీవో కుసుమకుమారీ, సీడీపీవో భారతి పాల్గొన్నారు. మండలంలో అన్నీ పంచాయితీల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించి అర్జీలు స్వీకరించారు.



మాట్లాడుతున్న లక్ష్మి

కాలువ పూడిక తీత పనులను ప్రారంభించిన లక్ష్మి

తాళ్లూరు, ఆగస్టు 23 : రైతుల పంట పొలాలకు దోర్నపువాగు నీరు అందించే రజానగరం పంట కాలువ పూడికతీత పనులను నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావులు ప్రారంభించారు. వితలాపురం వెళ్లే మార్గంలోని దోర్నపువాగు నుంచి రజానగరం పొలాలకు నీరు అందించేందుకు పంటకాలువ ఏర్పాటు చేశారు. ఆపంట కాలువ పూడికతో నిండి, చిల్లచెట్లతో నిండిపోయింది. దోర్నపువాగు ప్రవహిస్తే రజానగరం గ్రామ పొలాలకు నీరు వెళ్లే పరిస్థితి లేదు. గ్రామ మాజీ సర్పంచ్ ఖాశీం సైద్ కూడా పంటకాలువ దుస్థితి గురించి గతంలో వివరించారు. ఎంపీపీ తాటికొండ మండల పరిషత్ నిధుల్లో లక్షరూపాయలు మంజూరు చేశారు. ఆనిధులతో రజానగరం పంట కాలువ పూడిక తీత పనులు చేపట్టారు. మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నేతలు షేక్ కాశీంసైద్, మానం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి పాల్గొన్నారు.

అజరామరం.. ప్రకాశం

రాష్ట్ర అభివృద్ధి ఆయన కీలక పాత్ర

మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి

ఆంధ్రకేసరికి నివాళులర్పించిన కలెక్టర్, ఎమ్మెల్యే


ప్రకాశం విగ్రహం వద్ద మంత్రి స్వామి, కలెక్టర్, ఎమ్మెల్యే, మేయర్

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 23: అటు స్వాతంత్ర్య పోరాటంలోనూ, ఇటు రాష్ట్ర అభివృద్ధిలోనూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోషించిన పాత్ర అజరామరమని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి అన్నారు. ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రకాశం పంతులు విగ్రహానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రకాశం పంతులు జీవితచరిత్రపై ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించి ఆయన మునిమనుమడు సంతోష్ కుమార్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వామి మాట్లాడుతూ ఆంధ్రకేసరి తను సంపాదించినదంతా దేశసేవ కోసమే వెచ్చించిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యగ్రహం వంటి వాటిలో ప్రకాశం పంతులు పాత్ర ఎంతో ఉందని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు ఎన్నో మంచిపనులు చేశారన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి ప్రకాశం పంతులు అని అన్నారు. లక్ష్య సాధనలో నేటి యువత ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఆర్డీవో సుబ్బారెడ్డి, ఏఎస్పీ కే.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మంచినీటి చెరువులను నోటిఫైడ్ జాబితాలో చేర్చాలి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న డిప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడు

పర్చూరు, ఆగస్టు 23: పర్చూరు మంచినీటి చెరువులు నోటిఫైడ్ జాబితాలో లేకపోవటం వల్ల సాగర్, కొమ్మమూరు కాలువల నుంచి నీటిని సరఫరా చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని పర్చూరు గ్రామానికి చెందిన డిప్యూటీ కలెక్టర్ కఠారి రమేష్ నాయుడు అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి ప్రజల భాగస్వామ్యంతో గ్రామ ప్రణాళికలు తయారు చేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో గ్రామసభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మల్లా అంజమ్మ అధ్యతన వహించారు. డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పర్చూరు మంచినీటి చెరువులు నోటిఫైడ్ జాబితాలో లేకపోవటంతో ఏయేటి కాయేడు నీటికోసం తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పర్చూరు శ్మశాన వాటిక ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజ్‌ను ఏర్పాటు చయటంతోపాటు రహదారిని అభివృద్ధి చేయాలన్నారు. ఇందుకుసంబంధించి గ్రామస్థులతో కలసి తహసీల్దార్ బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి గౌస్‌లకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎనిమిది మంది డీటీలకు అడ్‌హాక్ ప్రమోషన్లు

ఒంగోలు(కలెక్టరేట్),ఆగస్టు 23: జిల్లాలో పనిచేస్తున్న ఎనిమిది మంది డిప్యూటీ తహసీల్దార్లకు అడ్‌హాక్ ప్రమోషన్ కల్పిస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. అడహక్ ఉద్యోగోన్నతి పొందిన డీటీలకు తహసీల్దార్లుగా పోస్టింగ్‌లు ఇచ్చారు. కలెక్టరేట్‌లోని పీఎస్‌వీపీ డీటీగా పనిచేస్తున్న పి.మురళీని కొండపి, మార్కాపురంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీగా పనిచేస్తున్న జి.ఆంజనేయులును టంగుటూరు తహసీల్దార్‌గా, పొదిలిలో రీసర్వే డీటీగా పనిచేస్తున్న కే.శాంతిని దోర్నాల, వెలిగండ్ల డీటీగా పనిచేస్తున్న సీహెచ్.నాగార్జునరెడ్డిని మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయ కేఆర్‌సీసీ స్పెషల్ తహసీల్దార్‌గా, నెల్లూరు జిల్లా కందుకూరు తహసీల్దార్ ఆఫీసు డీటీ బి.జనార్దన్‌ను జరుగుమల్లి, మార్కాపురం తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డీటీగా పనిచేస్తున్న డి.భాగ్యలక్ష్మిని కొమరోలు, చీమకుర్తిలో డీటీగా పనిచేస్తున్న బి.సత్యసాయి శ్రీనివాసరావును కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా, వైపాలెం ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీగా పనిచేస్తున్న ఎ.జితేంద్రకుమార్‌ను బేస్తవారపేట తహసీల్దార్‌గా నియమించారు. కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న టి.రవిని సింగరాయకొండ తహసీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు.

ఇద్దరు తహసీల్దార్లు బదిలీలు

జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. దోర్నాల తహసీల్దార్‌గా పనిచేస్తున్న పి.బాలాజీ విశ్వనాథ్‌ను కనిగిరి ఆర్డీవో కార్యాలయ ఏఓగా, మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కేఆర్‌సీసీ స్పెషల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న కే.దాసును అర్ధవీడు తహసీల్దార్‌గా నియమించారు.

సీఎస్‌పురం అభివృద్ధికి రూ.4.50 కోట్ల నిధులు

గ్రామసభలో మంత్రి స్వామి

ప్రజల విన్నపం మేరకు వివిధ పనులకు తీర్మానం

పాల్గొన్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా, ఎమ్మెల్యే ఉగ్ర


మాట్లాడుతున్న మంత్రి స్వామి, పక్కన ఉగ్ర, కలెక్టర్ అన్సారియా

సీఎస్‌పురం(పామూరు), ఆగస్టు 23 : సీఎస్‌పురం గ్రామ సుందరీకరణ కోసం రూ.4.50 కోట్లు మంజూరు చేస్తామని రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి చెప్పారు. సీఎస్‌పురం గ్రామంలో సర్పంచ్ పద్మావతి అధ్యక్షతన శుక్రవారం జరిగిన గ్రామసభలో మంత్రితో పాటు కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో గ్రామసభలు ఏర్పాటు చేసిందన్నారు. సీఎస్‌పురం గ్రామాభివృద్ధికి మంజూరవుతున్న నిధులతో స్థానికులకు పనులు కల్పిస్తామని చెప్పారు. ఆ నిధులతో గ్రామసభలో తీర్మానించిన మేరకు సీసీ రోడ్లు, అవెన్యూ ప్లాంటేషన్, రైతు పొలాల్లో ఫాంపాండ్ నిర్మాణాలు, నీటి కుంటలు, ఇంకుడు గుంటల నిర్మాణాలు చేపడతామన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్‌అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 729 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు జరుగుతున్నాయన్నారు. గ్రామసభల్లో తీర్మానించిన పనులకు నిధులు కేటాయించనున్నట్లు చెప్పారు. రెవెన్యూ సమస్యలు ఇక్కడే ఎక్కువగా వచ్చాయని, వాటి అవకతవకలపై ప్రత్యేక విచారణ చేపడతామని తెలిపారు. సదరం సర్టిఫికెట్లపై విచారణ చేస్తామని, ఉపాధ్యాయుల కొరత, సులభ కాంప్లెక్స్ నిర్మాణాలకు సహకరిస్తామని చెప్పారు. ప్రతి సోమవారం కనిగిరిలో ప్రత్యేకంగా మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. విద్యార్థిని రమ్య మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ శ్రీరాం పద్మావతి, ఉప సర్పంచ్ నరసయ్య, డీపీవో ఉషారాణి, జిల్లా షీప్ సొసైటి చైర్మన్ తోడేటి గోపి, డ్వామా పీడీ అర్జునరావు, ఆడీవో పాలపర్తి జాన్‌ఇర్విన్, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, ఎంపీడీవో రామచంద్రరావు, ప్రత్యేకాధికారి విద్యాసాగర్, రిటైర్డు ఐఏఎస్ పిడుగు బాబురావు, ఏపీడీ రాజారావు, టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, మాజీ ఎంపీపీ అల్లురయ్య, బోయిళ్ల నారాయణరెడ్డి, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మాలకొండయ్య, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, షేక్ అబ్దుల్లా, సీఐ భీమానాయక్ పాల్గొన్నారు.

గ్రామ సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఉగ్ర

కనిగిరి ఆగస్టు 23 : మండలపరిధిలోని చాకిరాల గ్రామమలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అంతేగాక పలు సమస్యలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, నాయకులు కేటీఆర్, పంచాయతీరాజ్ ఏఈ తిరుపాలయ్య పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో గ్రామసభ జరిగింది.

సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

దర్శి ఆగస్టు 23 : ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చెప్పారు. మండలంలోని కొత్తపల్లిలో శుక్రవారం జరిగిన గ్రామసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం అవసరమైన పనులను నిర్వహించేందుకు అధికారులకు అర్జీలు అందించాలన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుసుమకుమారీ, సీడీపీవో భారతి పాల్గొన్నారు. మండలంలో అన్నీ పంచాయితీల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీసీరోడ్లు, మురికి కాల్వలు, గోకులాల నిర్మాణాలకు నిధులు విడుదల చేయాలని అర్జీలు అందించారు. పలువురు వృద్ధులు పింఛన్ మంజూరుకు అర్జీలు ఇచ్చారు.

AJ ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

WANTED
■ రాధాకృష్ణ మందిరం, పాపరాజుతోట, చీరాల గుడిలో అర్చకులు కావలయును. ఆచార్యులుగాని, బ్రాహ్మణులు గాని కావలయును, గృహవసతి కలదు. సంప్రదించవలసిన నెంబర్: 94412 6990, 8008434383.
AJO-190410

WANTED
■ RBL బ్యాంక్, ఒంగోలు నందు పని చేయుటకు (DRA సర్టిఫికేట్ గల) కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతము. సంప్రః సెల్: 9248592495
AJO-200059

WANTED
■ నెలవారి జీతము పద్ధతిలో ఉద్యోగ అవకాశములు కలవు. ఆసక్తిగలవారు పూర్తి వివరములకు మధురశ్రీ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలు. సెల్: 9490469703
AJO-200060

WANTED
■ 6 నుండి 9వ తరగతి వరకు బయాలజీ బోధించుటకు ఆడ / మగ టీచర్ కావలెను. హాస్టల్ వసతి కలదు. హాస్టల్‌లో వంట మనిషి, హెల్పర్ కావలెను. సెల్: 9000845433.
AJO-190359

WANTED
■ ఒంగోలు సమతానగర్‌లోని శ్రీ గాయత్రి గ్రామర్ స్కూల్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ టీచర్ కావలెను. సంప్రదించండి. సెల్: 9014404155
AJO-295

WANTED
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k. Ph: 9160900024, 9640400073
AJH-16356

DISTANCE EDUCATION
■ గీతం డిగ్రీ కాలేజి, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఆథరైజ్డ్ స్టడీ సెంటర్ నందు B.A, BBA, B.Com, B.Lisc, MA(ALL), M.Com, MHRM, MSW కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఒంగోలు. సెల్: 98491 24970.
AJO-200101

PLOT FOR SALE
■ CRDA approved Chodavaram, Vijayawada gated layout Plots, 15 minutes from Benz Circle beautiful location between Krishna River & KEB Canal. M-9948099840, 9866602266
AJH-98269

BUSINESS
■ వాలంటీర్స్ Male & Females కి శుభవార్త నెలకు లక్ష రూపాయలకు పైగా 1 సం.లో 25 లక్షల నుండి 50 లక్షల వరకు సంపాదించుకొనే అద్భుత అవకాశం ఏజియా శాండల్ ఫుడ్ ప్రొడక్ట్స్ సం.99497 96940
AJB -194846

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

వైసీపీ పాలనలో పడకేసిన పంచాయతీరాజ్ వ్యవస్థ

» మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధ్వజం


సంతమాగులూరు: మక్కెనవారిపాలెంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

సంతమాగులూరు, ఆగస్టు 23: గత వైసీపీ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ పడకేసిందని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెంలో జరిగిన గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐదేళ్ల పాటు గ్రామాలు కనీసం వీధి లైట్లు కూడా లేకుండా చీకట్లో మగ్గాయని అన్నారు. గ్రామాల్లో అత్యవసర పరిస్థితి ఎదురైతే కనీసం బ్లీచింగ్ కూడా చల్లిన పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటైన కూటమి ప్రభుత్వంతో నేడు గ్రామాలు కొత్తగా చిగురులు తొడుగుతున్నాయని చెప్పారు. పూర్వ వైభవం కోల్పోయిన పంచాయతీ వ్యవస్థకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొత్త ఊపిరి ఇస్తున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో పంచాయతీలకు చెందాల్సిన రూ.13వేల కోట్లు తన సొంత ఖాతాకు మళ్లించుకుని గ్రామీణాభివృద్ధికి ద్రోహం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే గ్రామీణాభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ.990కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్ర వాటాగా రూ.500కోట్లు మొత్తం రూ.1,490కోట్లను గ్రామ పంచాయతీల ఖాతాలకు జమ చేశారన్నారు. గ్రామ పంచాయతీలపై జగన్మోహన్ రెడ్డి చూపిన వివక్షను తట్టుకోలేక వైసీపీ మద్దతుతో గెలిచిన సర్పంచులే ఆ పదవులకు దూరంగా ఉన్నారు. పంచాయతీల్లో రోడ్లు ఊడ్చేందుకు చీపుర్లు కూడా లేక సర్పంచులు అప్పులు చేసి పంచాయతీలను నిర్వహించే స్థితికి జగన్మోహన్ రెడ్డి తెచ్చారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపుగా వడివడిగా అడుగులు వేయడం గ్రామ సభల ద్వారా ప్రారంభమవుతుందని మంత్రి రవికుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సుబ్బారావు, తహసీల్దార్ కె.రవి బాబు, ఎంపీడీవో రాంప్రసాద్, తేలప్రోలు రమేష్, చేవూరి వాసిరెడ్డి, ఆట్లా చినవెంకటరెడ్డి, గొట్టిపాటి చౌదరి బాబు, చింతా రామారావు, దుద్దేల గాలియ్య, మక్కెన శ్రీనివాసరావు, ఏలూరి శ్రీనివాసరావు, సర్పంచ్ దారా సుజాత, ఎంపీటీసీ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడమే లక్ష్యం


మార్టూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు, ఆగస్టు 23: పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఇందుకోసం గ్రామసభలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. శుక్రవారం మార్టూరు, ఇసుకదర్శిలో జరిగిన గ్రామ సభలలో ఆయన మాట్లాడారు. గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం తీసుకురావాలనే ఆశయంతో ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా చూసిందన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలన్నారు. సక్రమంగా పనిచేయకపోతే సహించేదిలేదన్నారు. స్వయం సమృద్ధితో పంచాయతీలు కళకళ లాడాలన్నారు. గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళిక రచించామన్నారు. ఈసందర్భంగా గ్రామ సభలలో ప్రజల నుంచి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఈవోఆర్డీ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి తస్నీరు శ్రీనివాసరావు, సర్పంచ్ భుక్యా సుమితాబాయి, స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థకు జవసత్వాలు


చీరాల: దేశాయిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం(చీరాల), ఆగస్టు 23: పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రభుత్వం జవసత్వాలు తీసుకువస్తుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. శుక్రవారం చీరాల నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈక్రమంలో వేటపాలెం మండలం దేశాయిపేట, కొత్తపేట, చీరాల మండలం గవినివారిపాలెం, కావూరివారిపాలెంలో నిర్వహించిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో 17,500 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో ప్రణాళికలు రూపొందుతున్నాయన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు కోసం పది వేల కి.మీ.మేర డ్రయినేజీల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు జవాబుదారీతనంగా ఉన్నప్పుడే ప్రజల మన్ననలు పొందుతామన్నారు. కార్యక్రమంలో చీరాల, వేటపాలెం తహసీల్దార్లు గోపికృష్ణ, పార్వతి, ఎంపీడీవోలు నేతాజీ, శర్మ, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు గ్రామ సభలు దోహదం

బల్లికురవ, ఆగస్టు 23: గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని ఎంపీడీవో రాంబాబు తెలిపారు. శుక్రవారం మండలం లోని 21 గ్రామ పంచాయతీలలో సభలు జరిగాయి. బల్లి కురవలో జరిగిన సభలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే గ్రామ సభలలో చెబితే త్వరలో పరిష్కారం చేస్తామన్నారు.

గ్రామాలలో జరిగిన సభలలో సర్పంచ్‌లు, ప్రత్యేకాధికారులు, తహసీల్దార్ రవికుమార్, రమేష్, రామాంజనేయులు, హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధి పనులతో గ్రామాల అభివృద్ధి

పంగులూరు, ఆగస్టు 23: ఉపాధి హామీ నిధులతో చేపట్టే వివిధ పనులతో గ్రామాలు వేగవంతంగా అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో బి.రామాంజనేయులు అన్నారు. ప్రణాళికాబద్ధంగా చేపట్టే అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. శుక్రవారం మండలంలో అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించారు. పంగులూరులో జరిగిన గ్రామ సభలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో అందజేయాలని కోరారు. పంట కాలువలలో పెరిగిన చిల్ల చెట్లను తొలగించి నీటి పారుదలకు ఆటంకం లేకుండా చూడాలని రైతు సంఘం ప్రతినిధులు కోరారు.

కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, జడ్పీటీసీ రాయిణి ప్రమీల, కార్యదర్శి సునీత, పశువైద్యాధికారి మురళీకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఎంఈవో వీరాంజనేయులు, ఏఈ రామ్‌కుమార్, కిషోర్‌బాబు, ఎంపీఎం జ్యోతి ప్రసాద్, ఏపీవో సంతోషం, ఏవో సుబ్బారెడ్డిల నేతృత్వంలో పలు గ్రామాలలో జరిగిన సభలలో సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.


కరారివారిపాలెంలో మాట్లాడుతున్న వేటపాలెం ఎస్ఐ వెంకటేశ్వర్లు

పల్లె నిద్ర.. ప్రశాంత వాతావరణం

» కరారివారిపాలెంలో పాల్గొన్న ఎస్ఐ

చీరాల, ఆగస్టు 23: గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి శుక్రవారం రాత్రి ఒక్కో చోట పల్లె నిద్ర పేరుతో బస చేస్తారు. అక్కడి వారితో మాట్లాడతారు. ఆప్రాంతంలో అప్పటి వరకు ఉన్న పరిస్థితులు, కేసులు, వివాదస్పద వ్యక్తులు తదితర అంశాలపై ఆరా తీస్తారు. వివాదాస్పద వ్యక్తులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇస్తారు.

ఈనేపథ్యంలో వేటపాలెం ఎస్సై ఎం. వెంకటేశ్వర్లు, సిబ్బందితో కలసి శుక్రవారం రాత్రి మండల పరిధిలోని కరారివారిపాలెంలో పల్లెనిద్రలో భాగంగా బస చేశారు. గ్రామంలో గతంలో నెలకొన్న పరిణామాలు, ప్రస్తుత పరిస్థితుల క్రమంలో గ్రామస్థుల చట్టాలపై అవగాహన కల్పించుకోవల్సిన ఆవశ్యకతను ఎస్సై వివరించారు. శనివారం ఉదయం అవసరమైన అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చి అల్పాహారం కూడా అక్కడే తీసుకొని, ఆ తరువాత పోలీస్‌లు తమ విధులకు హాజరవుతారని పోలీస్ వర్గాలు తెలిపాయి.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద ఈ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు : నం. 1) శ్రీ గొల్లప్రోలు కృష్ణ, తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38/ఎ, ఐమ్మలవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187 నం.2) శ్రీమతి గొల్లప్రోలు సుబ్బాయమ్మ, భర్త గొల్లప్రోలు కృష్ణ, డి.నం.1-38/ఎ, ఐమ్మలవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.3) మెసర్స్ కైలాస్ హెచరీ, డి.నం.2/238, ఐమ్మలవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187. నం.4) మెసర్స్ తేజ ఆక్వా ఎంటర్‌ప్రైజెస్, డి.నం.3/70, పుల్లరివారి పాలెం గ్రామం, రామన్నపేట, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.5) శ్రీ మాచని మాధవ, తండ్రి వెంకటస్వామి, డి.నం.1-60, ఐమ్మలవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.6) శ్రీ కోల శ్రీనివాస రావు తండ్రి బాల రామయ్య, డి.నం.6-109ఎ, పందిళ్లపల్లి గ్రామం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187, నం.7) శ్రీ గొల్లప్రోలు తులసీరామ్ తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38, ఐమ్మలవారిపాలెం, పుల్లరివారిపాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187. నం.8) శ్రీ గొల్లప్రోలు రాజు తండ్రి శ్రీ రాములు, డి.నం.1-38/ఎ, ఐమ్మలవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187. నం.9) శ్రీ గద్దం శ్రీనివాస రావు తండ్రి శ్రీ రాములు, డి.నం.6-66, కొత్తపాలెం, చల్లారెడ్డి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523187.నం.10) శ్రీ వారా వెంకటేశ్వర్లు, తండ్రి పెద వెంకటేశ్వర్లు, డి.నం.1-93, ఐమ్మలవారిపాలెం, పుల్లరివారి పాలెం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523187 వారి నుండి 9.07.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏమేని ఇతర బకాయితో కలిపి 08.07.2024 నాటికి రూ.4,17,50,483/- (రూపాయలు నాలుగు కోట్ల పదిహేడు లక్షల యాభై వేల నాలుగు వందల ఎనభై మూడు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి 7 ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే ఈ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-బి : (శ్రీ గొల్లప్రోలు కృష్ణ, తండ్రి శ్రీ రాములుకు చెందిన ఆస్తి)
ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ జిల్లా, కొత్తపట్నం మండలం, పాదర్తి గ్రామపంచాయతీ మరియు గ్రామ సర్వే నం.786/6, పాదర్తి, ఎ.4.40 సెంట్ల విస్తీర్ణం కలిగిన భూమి మరియు దానిలో "కైలాస్ హెచరీ" అనే పేరు మరియు శైలిలో ఉన్న హెచరీ. సరిహద్దులు: తూర్పు: పెరివలి బ్రిజేంద్ర ప్రసాద్ వ్యవసాయ భూమి, దక్షిణం: సిద్దాల నాగమ్మ వ్యవసాయ భూమి, పశ్చిమం: డొంక, ఉత్తరం: షేక్ మాలిక్ బాషా, షేక్ కాలేశా విక్రయించిన వ్యవసాయ భూమి.

రిజర్వు ధర: రూ. 3,60,00,000/-
(రూపాయలు మూడు కోట్ల అరవై లక్షలు మాత్రమే)

ఈ-వేలం వివరాలు

ఈ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీ :	ప్రదేశం
10-09-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, నం.37-1-167(55), గ్రౌండ్ ఫ్లోర్, వామ ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002. టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.9347078104

ఈ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ చేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, నం.37-1-167(55), గ్రౌండ్ ఫ్లోర్, వామ ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానికిపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.9347078104లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.
ప్రదేశం : కుంబకోణం, తేదీ : 11.07.2024 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు


అద్దంకిలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతాలలో పాల్గొన్న మహిళలు

అద్దంకి, ఆగస్టు 23: శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. సుమారు వంద మంది మహిళా భక్తులు వరలక్ష్మీ వ్రతాల పూజలలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈవో కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి పట్టణంలోని చక్ర సహిత వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.


చినగంజాం: సామూహిక రాజ్యలక్ష్మీ వ్రతాలలో పాల్గొన్న మహిళా భక్తులు

చినగంజాంలో.. చినగంజాం, ఆగస్టు 23: స్థానిక భూ సమేత భావనారాయణస్వామి దేవస్థానంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సామూహిక రాజ్యలక్ష్మీ వ్రతాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి మోహన లక్ష్మీనరసింహాచార్యులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. అనంతరం శాస్త్రోక్తంగా మహిళా భక్తులచే సామూహిక వ్రతాలు నిర్వహించారు. పూజల తదనంతరం తీర్థ ప్రసాదాలను వినియోగం చేశారు. వ్రతాలలో పాల్గొన్న మహిళా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ సేవాదళ్ సభ్యులు జి. పిచ్చయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాల సుస్థిర అభివృద్ధికి కృషి

» మండల ప్రత్యేకాధికారి హనుమంతరావు

చినగంజాం, ఆగస్టు 23: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల సుస్థిర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి సీహెచ్ హనుమంతరావు అన్నారు. చినగంజాం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రాయని ఆత్మారావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రాజుబంగారుపాలెం, చినగంజాం గ్రామ సభలలో పాల్గొన్న తహసీల్దార్ జి.ప్రభాకరరావు, ఎంపీడీవో కె.స్వరూపరాణిలు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామ ప్రణాళికలు తయారుచేసి వాటిని అమలు పరిచినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహించి, ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించే పనులను గుర్తించారు. గ్రామ సభలలో నోడల్ అధికారులు డి.దాసు, ఎన్.కోటేశ్వరరావు, ఎన్.వేణుగోపాలకృష్ణమూర్తి, కె.అంజిబాబు, కె.భాస్కరరావు, జి.రాజశేఖర్, జి.లక్ష్మీదేవి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, టీడీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మేదరమెట్ల, ఆగస్టు 23: మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి అన్నారు. తద్వార గ్రామాల్లో అభివృద్ధి పనులను పూర్తి చేసుకోవాలని చెప్పారు. శుక్రవారం తిమ్మనపాలెంలో జరిగిన గ్రామ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పొలాలకు వెళ్లే లింక్ రోడ్లు, నీటి పారుదలకు అవసరమైన కాలువలు, శ్మశానాల ప్రహరీలు, అవసరమైన చోట్ల సిమెంటు రోడ్ల నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా చేసుకోవచ్చునని చెప్పారు. పండ్ల తోటల పెంపకం, నీటి కుంటల తవ్వకం కోసం ఈ పథకాన్ని నియోగించుకోవచ్చునని చెప్పారు.

కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, అద్దంకి రూరల్ సీఐ శివరామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సభలలో రైతులు తమకు అవసరమైన అన్ని ప్రణాళికలు చేర్పించారు.

మార్టూరు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం మండలంలోని అన్నిగ్రామాలలో సభలు నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీల వద్ద పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఆదేవిధంగా యద్దనపూడి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణకుమారి, తహసీల్దార్ నాగరాజు, అధికారులు, పంచాయతీల కార్యదర్శులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



మేదరమెట్ల: గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి

ఇంకొల్లు: ఇంకొల్లులో శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో గ్రామాల అభివృద్ధికి పనుల గుర్తింపుపై సర్పంచ్ ఏజర్ల ప్రసన్న అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని పలు ప్రధానసమస్యలతో తాము పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. ఈవోఆర్డీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంకొల్లు పంచాయతీ పరిధిలో జాతీయ ఉపాధి హామీ నిధులతో అభివృద్ధి పనులు చేసేందుకు కోటి ఆరు లక్షలతో ప్రతిపాదనలు తయారుచేశామన్నారు. సభలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో పాలేరు రామకృష్ణ, కరి శ్రీనివాసరావు, బెల్లం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు. గంగవరం, భీమవరం, ఇడుపులపాడు, కొణికి, సూదివారిపాలెం, నాగండ్ల, సుబ్బారెడ్డిపాలెం గ్రామాలలోనూ గ్రామసభలు జరిగాయి.

కారంచేడు(పర్చూరు): కారంచేడు మండలంలో శుక్రవారం జరిగిన గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 14 గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన సభలు నిర్వహించారు. ఈ సభల్లో ప్రత్యేక నోడల్ అధికారులు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. కారంచేడులో తహసీల్దార్ కె.నరసింహారావు, స్వర్ణలో ఎంపీడీవో పి.లక్ష్మీనారాయణ, కుంకలమర్రులో ఈవోఆర్డీ ఆర్.రమేష్‌బాబు, పోతినవారిపాలెంలో ఎంఈవో మొలబంటి వెంకటేశ్వర్లు, నాయుడువారిపాలెంలో ఏవో సుధీర్‌బాబు పాల్గొన్నారు.

అలాగే, కొడవలివారిపాలెంలో ఎంఈవో సత్యనారాయణ, దగ్గుబాడులో పీఆర్ ఏఈ సీహెచ్ రామచంద్రుడు, జరుబులవారిపాలెంలో ఏపీఎం మధుసూదనరావు, యర్రంవారిపాలెంలో విద్యుత్‌శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

గొయ్యిలోకి దూసుకుపోయిన కారు.. తప్పిన ప్రమాదం

అద్దంకి, ఆగస్టు 23: కారు అదుపుకాక లోతైన గొయ్యిలోకి దూసుకుపోయిన ఘటన భవనాసి చెరువు సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని శింగరకొండ సమీపంలో భవనాసి చెరువు కట్ట వద్ద మలుపులో హైదరాబాద్ వైపు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న కారు శుక్రవారం సాయంత్రం అదుపుకాక లోతైన గొయ్యిలోకి దూసుకుపోయింది.

కారులో ఒక వ్యక్తి మాత్రమే ప్రయాణిస్తుండగా ఎలాంటి గాయాలు కాకుండా బయటపడ్డాడు. కారు బోల్తా పడకుండా నేరుగా దూసుకుపోవటంతో ప్రాణాపాయం నుంచి బయటపడినట్టు తెలుస్తుంది.


భవనాసి చెరువు సమీపంలో గొయ్యిలోకి దూసుకుపోయిన కారు


తహసీల్దార్ అదుపులో ఉన్న ఎడ్ల బండ్లు

ఉచిత ఇసుక విధానం అమలు అందరిబాధ్యత

కొత్తపేట(చీరాల), ఆగస్టు 23 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక విధానం అమలు అందరి బాధ్యతని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చెప్పారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చట్ట విరుద్ధమని చెప్పారు. తహసీల్దార్ గోపికృష్ణ, సిబ్బంది పాతచీరాల పరిధి నుంచి ఇసుకను తరలిస్తున్న ఎడ్ల బండ్లను యజమానులతో సహా పట్టుకున్నారు. వాటిని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈక్రమంలో శుక్రవారం ఎడ్ల బండ్ల యజమానులు ఎమ్మెల్యే కొండయ్యను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తాము కేవలం రోజువారీ కూలీ గిట్టుబాటు అవుతుందని బండ్లతో ఇసుకను తోలుకుంటున్నామని చెప్పారు.

దీనిపై ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఎడ్ల బండ్లతో ఇసుక తవ్వకాలు, రవాణా కూడా నేరమన్నారు. ఎవరైనా తమ సొంత అవసరాలకు తోలుకోవచ్చునని చెప్పారు. అది కూడా తహసీల్దార్ల అనుమతి పత్రం పొంది మాత్రమే తోలుకోవాలన్నారు. అధికారులు పట్టుకున్న ఎడ్ల బండ్లను తొలితప్పుగా భావించి ఎలాంటి అపరాధ రుసుం లేకుండా విడుదల చేస్తారని చెప్పారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులకు పట్టుబడ్డ ఎడ్ల బండ్ల యజమానుల నుంచి ఇకపై అనుమతి లేకుండా ఇసుక తోలమని సంతకాలు తీసుకుని ఎడ్ల బండ్లను పంపించి వేశారు. కార్యక్రమంలో వేటపాలెం, చీరాల తహసీల్దార్లు పార్వతి, గోపికృష్ణ, అధికారులు, ఎడ్ల బండ్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు చేయూత

బల్లికురవ, ఆగస్టు 23: గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమ అభివృద్ధికి చేయూత నిస్తామని కృష్ణ మిల్క్ యూనియన్ విజయ డెయిరీ జిల్లా మేనేజర్ దిలీప్‌కుమార్ తెలిపారు. మండలంలోని ముక్తేశ్వరం గ్రామంలో శుక్రవారం గత నాలుగు నెలల కాలంలో కృష్ణ మిల్క్ కేంద్రానికి పాలుపోసిన రైతులకు రూ.లక్షా 47వేల బోనస్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడేలా మూడు మాసాలకు ఒకమారు బోనస్‌ను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుబ్బారెడ్డి, ముక్తేశ్వరం సంఘం అధ్యక్షుడు సబ్బవిస్ బాలకృష్ణ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

దాతల సహకారం మరులేనిది


బిందుశ్రీకి నగదు బహుమతి అందజేస్తున్న పెదగంజాం ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు

చినగంజాం, ఆగస్టు 23: దాతల సహకారం మరువలేనిదని ప్రధానోపాధ్యాయుడు ఎం.దేవదత్తం అన్నారు. మండలంలోని పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24లో జరిగిన పదో తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పెదగంజాం ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం నగదు బహుమతులను అందజేశారు. పదో తరగతి పరీక్షలలో పాఠశాలలో మొదటి స్థానం సాధించిన మరుప్రోలు బిందుశ్రీకి రూ. ఐదు వేలు, రెండో స్థానం పొందిన యరమాల ఉమామహేశ్వరికి రూ.నాలుగు వేలు, మూడవ స్థానంలో నిలిచిన వడ్లమూడి పావని, వడ్లమూడి సాయి దివ్యలకు ఒక్కొక్కరికి రూ.మూడు వేలు, ఈవిద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుతున్న మాచవరపు రాజ్‌కుమార్‌కు రూ.1,116 నగదు బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో పెదగంజాం ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు ఆసోది బ్రహ్మానందరెడ్డి, పుట్టా చెంచారెడ్డి, ఆసోది దశరథరామిరెడ్డి, కుక్కల అంకిరెడ్డి, కుక్కల వెంకటేశ్వరరెడ్డి, ఆసోది వెంకటరమణారెడ్డి, ఎ.అంజిరెడ్డి, పి.మల్లికార్జునరెడ్డి, పెల్లేటి కృష్ణారెడ్డి, మరప్రోలు వీరారెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ ఆసోది సుదర్శనరెడ్డి, వైస్‌చైర్మన్ రామపాటి మరియమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

చినగంజాం, ఆగస్టు 23: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారులు ఎస్.విజయ్‌బాస్కరరావు, పి.సాయిశ్రీచరణ్, ఎంఎన్‌వో పమిడాల సుబ్బారావును చినగంజాం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు రాయని ఆత్మారావు, చెరుకూరి రాఘవయ్యలు, గ్రామ పెద్దలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. సూపర్‌వైజర్ ఎం.చిరంజీవి అధ్యక్షతన జరిగిన సభలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మాట్లాడుతూ అవార్డు గ్రహీత సుబ్బారావు రోగులకు అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ జిలాని, కొక్కిలిగడ్డ విష్ణు, సాయిబాబా, రైల్వే ఎస్ఐ జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు విరాళం

వేటపాలెం(చీరాల), ఆగస్టు 23: కొణిజేటి చేనేతపురిలోని ఎంపీయూపీ ఆవరణలో ఏర్పాటుచేసిన సరస్వతి విగ్రహాన్ని ఎమ్మెల్యే కొండయ్య శుక్రవారం ఆవిష్కరించారు. సరస్వతిదేవికి పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కగా చదువుకుని, ఉన్నతంగా ఎదగాలని చెప్పారు. అనంతరం పలువురు దాతలు అన్న క్యాంటీన్‌కు రూ.1,05,580 విరాళంగా అందజేశారు. ముత్తు కుమరన్ రూ.50,116, సరళాదేవి రూ.25,116, దోగిపర్తి బాలకృష్ణ 10,116, కీర్తి పూర్ణచంద్రరావు రూ.10,116, బుర్ల సాంబశివరావు రూ. 10,116 అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బధిరుల ఆశ్రమ పాఠశాలకు బియ్యం అందజేత

అద్దంకిటౌన్, ఆగస్టు 23: బాపట్ల జిల్లా అర్చక సమైక్య అధ్యక్షుడు మేదూరి జానకిరామ్ శుక్రవారం అద్దంకిలోని శ్రీ చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు బియ్యం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. బధిరుల సమక్షంలో తన కుమారుడు చరణ్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి. సురేంద్రబాబుర, అద్దంకి సీమ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు జె.హనుమంతరావు, మేదూరి పావని, లాస్య నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

600 మందికి అన్నదానం

అద్దంకిటౌన్, ఆగస్టు 23: అన్న క్యాంటీన్‌లో శుక్రవారం దాత 600 మందికి అన్నదానం నిర్వహించారు. మండలంలోని నాగులపాడుకు చెందిన కుంచాల లక్ష్మీనారాయణ తన సోదరి తస్నీరు శివకుమారి 10వ వర్ధంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. అద్దంకిలోని అన్న క్యాంటీన్‌లో 600 టోకెన్లు (మూడు వేల రూపాయలు) కొనుగోలు చేసి క్యాంటీన్‌కు వచ్చిన వారందరికి భోజనం పెట్టించారు.


చిరుధాన్యాల సాగుతో ప్రయోజనం

కావూరివారిపాలెం(చీరాలటౌన్), ఆగస్టు 23: ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు చిరుధాన్యాల సాగుతో ప్రయోజనం పొందుతారని డీపీఎం వాణిశ్రీ అన్నారు. చీరాల మండలం కావూరివారిపాలెంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ఆధ్వర్యంలో లేళ్ల వెంకటరమణారావుకు చెందిన మూడు ఎకరాల్లో కొర్రలు చల్లారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసరెడ్డి, శిరీష, కవిత, నిర్మల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో తెగుళ్ల నివారణ

ఇంకొల్లు, ఆగస్టు 23: మినుము తెగుళ్ల నివారణకు విత్తనశుద్ధి చేసుకోవాలని పర్చూరు ఏడీఏ ఎన్.మోహనరావు సూచించారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పావులూరులో మినుము, పత్తి పైర్లను ఆయన పరిశీలించారు. మినుములో పచ్చబూడిద తెగులు నివారణకు మైక్లోబుటానిల్ ఎకరాకు 200గ్రా నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పత్తి పైరులో రసం పీల్చే పురుగుల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గొంగళిపురుగు నివారణకు తొలిదశలోనే వేపగింజల కషాయాన్ని ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ఇంకొల్లు మండల వ్యవసాయాధికారి వేణుగోపాల్, అభ్యుదయరైతులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు
శనివారం 24 ఆగస్టు 2024



29న జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం

నెల్లూరు (జడ్పీ), ఆగస్టు 23: జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశం ఈనెల 29న నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో కన్నమనాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటల నుంచి స్థాయీ సంఘ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, రోడ్లు భవనాలు, డ్వామా, గృహ నిర్మాణం, విద్యుత్, పశు సంవర్థక, మత్స్య, ఉద్యాన, విద్యా, వైద్యం, సమగ్రశిశు సంక్షేమం, గిరిజనాభివృద్ధి, సాంఘిక సంక్షేమ శాఖలపై స్టాండింగ్ కమిటీలో చర్చిస్తారని పేర్కొన్నారు. చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.


పెన్నా జలాల్లో కుంకుమను నిమజ్జనం చేస్తున్న భక్తులు

పెన్నా తీరాన భక్తిపారవశ్యం

పెన్నా ఒడ్డున వెలసిన కామాక్షిదేవి సమేత సంగమేశ్వరాలయంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా లక్ష కుంకుమార్చన జరిగింది. తొలుత వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివారికి మహాన్యాసపూర్వక విశేష ఏకాదశ ద్రవ్యాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం బద్వేలుకు చెందిన బ్రహ్మశ్రీ కనుమళ్ల సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో 11 మంది వేదపండితులు కామాక్షిదేవికి సామూహిక లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలతో నిర్మాల్య కుంకుమను భక్తులు ర్యాలీగా తరలివెళ్లి పెన్నా జలాల్లో నిమజ్జనం చేశారు. దీంతో నదీ జలాలు ఎరుపెక్కాయి. ఆ తరువాత భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

\- సంగం

జైల్ సూపరింటెండెంట్ బదిలీ

నెల్లూరు(క్రైం): జిల్లాలోని వెంకటాచలం మండలం చెముడుగుంటలో గల జిల్లా కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ కే రాజేశ్వరరావు కడప సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నెల్లూరులోని ఏపీస్టార్స్ ప్రిన్సిపాల్ ఎస్ రాజారావును ప్రభుత్వం నియమించింది. కడప సెంట్రల్ జైల్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఐఎన్‌హెచ్ ప్రకాష్‌ను నెల్లూరులోని ఏపీ స్టార్స్ ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ జైళ్లశాఖ డీఐజీ కుమార్ విశ్వజిత్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఐదేళ్ల ఎదురుచూపులు ఫలించనున్నాయి. 2014-19 మధ్య టీడీపీ హయాంలో ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారులకు ప్రస్తు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. అప్పట్లో బకాయి పడిన బిల్లులను చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగీకరించారు. త్వరలోనే బిల్లులు మంజూరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే జిల్లా నుంచి ప్రభుత్వానికి నివేదిక వెళ్లింది. జిల్లాలో 29,861 ఇళ్ల లబ్ధిదారులకు సుమారు రూ.40.62 కోట్ల బకాయిలు అందనున్నాయి.


సంగం : బిల్లులు రాకపోవడంతో అసంపూర్తిగా ఆగిన ఇంటి ముందు పట్టతో ఏర్పాటు చేసుకున్న గుడిసె

ఎన్నాళ్లకెన్నాళ్లకు!

- నాటి ఎన్టీఆర్ గృహాలకు అందని బిల్లులు
- జిల్లాలో రూ.40.62 కోట్ల వరకు బకాయి
- ఆరా తీస్తున్న కూటమి ప్రభుత్వం
- జాబితా తయారీలో యంత్రాంగం సన్నద్ధం

నెల్లూరు (జడ్పీ)/సంగం, ఆగస్టు 23 : జిల్లాలో పేదల సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో అప్పటి టీడీపీ ప్రభుత్వం (2014-19) ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం, ప్రధానమంత్రి ఆవాస యోజనా పథకంలో 2016-17, 2017-18, 2018-19, 2019-20 నాలుగు విడతలుగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 39,500 పక్కా గృహాలను మంజూరు చేసింది. ఎన్టీఆర్ పక్కా గృహాలకు రూ.1.5 లక్షలు, పీఎంఏవై పథకంలో రూ.2 లక్షలు చొప్పున కేటాయించారు. దీంతో సొంతింటి కల నెరవేర్చుకునేందుకు లబ్ధిదారులు ముందుకు వచ్చి నిర్మాణాలు చేపట్టారు. మొదటి విడతలో చేపట్టిన 12,500 గృహాల్లో సుమారు 11,228 పూర్తయ్యాయి. వీటిని బిల్లులు పూర్తిగా చెల్లించారు. ఆ తరువాత రెండు, మూడు, నాల్గవ విడతలో చేపట్టిన పక్కా గృహాల్లో కొన్ని పూర్తవగా, కొన్ని శ్లాబ్‌లెవల్, మరికొన్ని రూఫ్‌లెవల్, ఇంకొన్ని బేస్‌మెంట్ తదితర దశల్లో సుమారు 29,861 పక్కా గృహాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఇందుకుగాను సుమారు రూ.40.62 కోట్ల బకాయిలు లబ్ధిదారులకు చెల్లించాల్సి ఉంది.

● లబ్ధిదారులను పట్టించుకోని వైసీపీ

ఏ ప్రభుత్వం అమలు చేసిన పథకాలైనా ఆ తర్వాత వచ్చే ప్రభుత్వం కొనసాగించడం ఆనవాయితీ. కానీ గత వైసీపీ సర్కారు మాత్రం ఇందుకు భిన్నంగా పథకాలన్నింటినీ నిర్దాక్షిణ్యంగా ఆపేసింది. ఆ కోవలోదే ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కూడా. 2019, ఎన్నికలు సమీపించేసరికి అనేక ఇళ్ల నిర్మాణం పెండింగ్‌లో ఉండిపోయాయి. ఆ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ అప్పటికే వివిధ దశల్లో ఉన్న ఎన్టీఆర్ గృహాల గురించి పట్టించుకోలేదు. రకరకాల కారణాలు చూపుతూ పెండింగ్ బిల్లులు చెల్లించలేదు. దీంతో ఐదేళ్లుగా లబ్ధిదారులకు ఎదురుచూపులు తప్పలేదు.

నియోజకవర్గాల వారీగా పెండింగ్‌లో ఉన్న గృహాలు

నియోజకవర్గం	గృహాలు	బకాయి (రూ.కోట్లలో)
ఆత్మకూరు	5,636	7.52
కందుకూరు	3,621	4.33
కావలి	5,279	6.33
కోవూరు	4,192	5.43
నెల్లూరు రూరల్	1,307	1.80
సర్వేపల్లి	5,865	8.94
ఉదయగిరి	3,961	6.28
మొత్తం	29,861	40.62


● కూటమి ప్రభుత్వం తీపి కబురు

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం, ఆ వెంటనే ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు బకాయి బిల్లులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లాలోని గృహనిర్మాణ శాఖ అధికారులు జాబితాలను సిద్ధం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 25 నుంచి ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేసి ఆత్మకూరు, కందుకూరు, కావలి, కోవూరు, నెల్లూరు రూరల్, సర్వేపల్లి, ఉదయగిరి నియోజకవర్గాల్లో నిలిచిన ఎన్టీఆర్ గృహాలను సచివాలయాల వారీగా ఏ స్థాయిలో ఉన్నాయన్న జాబితాను సిద్ధం చేయనున్నారు. వచ్చేనెల 10వ తేదీ నాటికి జాబితా సిద్ధం చేసి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. త్వరలో బకాయిలు వస్తాయని తెలియడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి.

ఎవరు.. ఎక్కడ!?

పరిపాలనలో కీలకమైన జిల్లా అధికారుల బదిలీలపై ఉత్కంఠ వీడలేదు. గత రెండు నెలలుగా చర్చలు జరుగుతున్నా ఓ కొలిక్కి రావడం లేదు. ఏ శాఖకు ఎవరు జిల్లాస్థాయి అధికారి అనేది ఇంతవరకు ఫైనల్ కాలేదు. వైసీపీ ప్రభుత్వంలో నియమితులైన అధికారులే ఇప్పటికీ కొనసాగుతున్నారు. దీంతో పాలనపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.

- కొలిక్కిరాని అధికారుల బదిలీల ప్రక్రియ
- పలుమార్లు చర్చల్లో కుదరని ఏకాభిప్రాయం
- వైసీపీతో అంటకాగిన అధికారులతోనే పేచీ
- మాకెందుకులేనన్న ధోరణిలో ప్రస్తుత అధికారులు
- నాయకుల సిఫార్సు లేఖల కోసం బారులు



నెల్లూరు (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతమున్న అధికారులు ఎలాగో తమను బదిలీ చేస్తారన్న నిర్ణయానికి వచ్చి పాలనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టడం లేదు. వీరంతా వేరే ప్రాంతాల్లో పోస్టింగ్‌ల కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు. దీంతో ఆయా శాఖల్లో ఫైళ్లు కదలడం లేదు. ఆఖరుకు పత్రికల్లో వస్తున్న ప్రజాసమస్యలపై వివరణ ఇవ్వాలంటూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తున్నా పట్టించుకునే తీరిక వారికి లేకుండా పోయింది. కొంతమంది అధికారుల్లో ఇంకా వైసీపీ తాలూకా నిర్లక్ష్యం వీడడంలేదు. అప్పట్లో పని చేయకపోయినా ఎవరూ పట్టించుకునేవారు కాదు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం గట్టిగా ఉండటంతో ఈ అధికారుల తీరు ఇబ్బందిగా మారుతోంది. సాధారణ బదిలీల కన్నా ముందుగానే జిల్లా అధికారుల బదిలీలు పూర్తి చేయాలని భావించినా సాధ్యపడలేదు. దీంతో ఉద్యోగుల సాధారణ బదిలీలు పూర్తయిన వెంటనే జిల్లా అధికారుల బదిలీలు కూడా పూర్తి చేసి పాలనను గాడిలో పెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే జిల్లాలో ఏ శాఖకు ఎవరిని నియమించాలన్నదానిపై ఎమ్మెల్యేల మధ్య ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదు.

● ఉద్యోగుల్లో బదిలీల సందడి

సాధారణ బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో అన్ని శాఖల్లో ప్రస్తుతం బదిలీల ఫీవర్ కొనసాగుతోంది. నచ్చిన చోటకు వెళ్లేందు కు కొందరు ప్రయత్నాలు సాగిస్తుంటే, మరికొందరు ఉన్న చోటును కాపాడుకునేందుకు పాట్లు పడుతున్నారు. ఐదేళ్లు ఒకేచోట పని చేసిన వారికి తప్పనిసరి బదిలీ కావడంతో ఆ ఖాళీలన్నీ ఆయా శాఖలు ప్రకటించాయి. ఈ స్థానాలకు వెళ్లేందుకు ఆసక్తి కలిగిన వారు ఎమ్మెల్యేల సిఫారసు లేఖలను తెచ్చుకుంటున్నారు. అదే సమయంలో పరిపాలన సౌలభ్యం కింద జీరో సర్వీసు ఉద్యోగులను కూడా బదిలీ చేసే అవకాశం ఉంది. దీంతో వైసీపీ ప్రభుత్వంలో వివక్షకు గురైన ఉద్యోగులు కీలకస్థానాల్లో తమకు అవకాశం కల్పించాలంటూ ఎమ్మెల్యేలను కోరుతున్నారు. సిఫారసు లేఖల కోసం వచ్చే ఉద్యోగులతో ఎమ్మెల్యేల కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి.

● జిల్లాస్థాయి పోస్టులకు పైరవీలు

ప్రభుత్వం మారగానే జిల్లాస్థాయి పోస్టులకు పైరవీలు ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న అధికారులు జిల్లాలో పోస్టులు సంపాదించుకునేందుకు ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు. సందట్లో సడేమియాలా వైసీపీ ప్రభుత్వంలో కీలక పోస్టులు అనుభవించడంతోపాటు వైసీపీ నేతలతో అంటకాగి తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న పలువురు అధికారులు కూడా జిల్లాలో తిష్ట వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒంగోలు జడ్పీ సీఈవోగా పనిచేసి వైసీపీతో అంటకాగిన ఓ అధికారి జిల్లాలో డీపీవో పోస్టుకు రెకమండ్ చేయించుకోవడమే ఇందుకు ఉదాహరణ. ఆర్డీవో, డీఎస్పీ పోస్టులకూ పలువురు వివాదాస్పద అధికారులు ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. ఇలాంటి అధికారులంతా ఎమ్మెల్యేల మద్దతు సంపాదించుకున్నారు. దాదాపుగా జిల్లాస్థాయి పోస్టులకు అధికారుల పేర్లు ఎమ్మెల్యేల సమావేశంలో చర్చకు వచ్చాయి. ఇప్పటికి రెండు దఫాలుగా ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలంతా సమావేశమై జిల్లాస్థాయి అధికారుల పోస్టులపై చర్చించారు. కొన్ని కీలక పోస్టుల విషయంలో వారి మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. డీపీవో, డీఆర్‌డీఏ పీడీ, జడ్పీ సీఈవో, డ్వామా పీడీ, నుడా వీసీ, ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించి ఆశావాహులు ఎక్కువగా ఉన్నారు. త్వరలో మరోసారి ఎమ్మెల్యేలంతా పోస్టులపై చర్చించనున్నారు.

వైద్యుల భద్రతకు ఏర్పాట్ల పరిశీలన

నెల్లూరు (వైద్యం) : కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచార ఉదంతం నేపథ్యంలో నెల్లూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యాధికారులు స్పందించారు. విధుల్లో ఉన్న మహిళా వైద్యులకు తగిన భద్రత కల్పించటంతోపాటు వారికి కల్పించాల్సిన వసతులను పరిశీలించారు. దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదితోపాటు రెస్టరూమ్, ప్రత్యేక బాత్‌రూమ్‌ల ఏర్పాటును పరిశీలించారు. మహిళా వైద్యులకు తగిన భద్రత కల్పించేందుకు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేంద్ర, డాక్టర్ మస్తాన్‌బాషా, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కళారాణి పాల్గొన్నారు.

మన ఊరు.. మన బాధ్యత

- గ్రామసభల్లో తీర్మానించుకున్న సర్పంచులు, ప్రజలు
- 722 పంచాయతీల్లో గ్రామసభలు
- స్వయంగా పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

నెల్లూరు (ఆంధ్ర జ్యోతి), ఆగస్టు 23 : 'మన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత. అందుకు అందరం కలిసి కట్టుగా పనిచేద్దాం.' అంటూ సర్పంచులు, గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో కునారిల్లిన గ్రామపాలనను తిరిగి గాడిలో పెట్టేందుకు ఎన్డీఏ ప్రభుత్వం పూనుకుంది. గ్రామల అభివృద్ధే లక్ష్యంగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా 722 పంచాయతీల్లో గ్రామ సభలు జరిగాయి. ఎమ్మెల్యేల నుంచి వార్డు సభ్యుడి దాకా, కలెక్టర్ నుంచి సచివాలయ ఉద్యోగి వరకు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామసభల్లో పాల్గొన్నారు. సర్పంచుల అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో ఆయా గ్రామాల అభి వృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. గ్రామపరిధిలో ఉన్న సమస్యలను ఎలా పరిష్కరించాలన్న దానిపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. వీటిని పంచాయతీ పాలకవర్గంలో తీర్మానించి అమలు చేస్తామని సర్పంచులు ప్రకటించారు. చాలా పంచాయతీల్లో గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చేపట్టలేకపోయామని, తమ విధులు, నిధులు లాగేసుకున్నారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై పలు పంచాయతీల్లో గ్రామస్థులు కార్యదర్శులను నిలదీశారు. నెల్లూరు రూరల్ మండలం కాకుపల్లి పంచాయతీలో జరిగిన గ్రామసభకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. సర్వేపల్లి నియోజక వర్గం మనుబోలు మండలంలోని పిడూరు, వెంకటాచలం మండలంలోని కురిచర్లపాడు, పొదలకూరు మండలంలోని అయ్యవారిపాళెంలలో సభలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి పాల్గొన్నారు. కోవూరులో జరిగిన గ్రామసభకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, అల్లూరు మండలంలోని నార్త్ ఆములూరు, బోగోలు మండలంలోని జువ్వలదిన్నె గ్రామసభలకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి విచ్చేశారు. కందుకూరు మండలం కొండముడుసుపాళెం, ఉలవపాడు మండలం ఆత్మకూరు గ్రామంలో జరిగిన సభలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఆత్మకూరు మండలం నూవ్వురుపాడులో కలెక్టర్ ఆనంద్, జడ్పీ సీఈఓ కన్నమనాయుడు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్న చోట ఆయా గ్రామస్థులు వారి సమస్యలను వీరి దృష్టికి తీసుకొచ్చారు. పెద్ద సంఖ్యలో అర్జీలను అందచేశారు.


నెల్లూరు రూరల్ : కాకుపల్లిలో ఎంపీ వేమిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

● స్వర్ణ గ్రామంగా మార్చడమే లక్ష్యం : కలెక్టర్

ఆత్మకూరు: గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన మార్పులు తేవాలన్నదే లక్ష్యంగా అన్ని గ్రామాల్లో ఒకే రోజు 772 గ్రామసభలు నిర్వహించినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఆత్మకూరు మండలం నువ్వూరుపాడులో జరిగిన సభలో ప్రజల నుంచి పలు సమస్యలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని స్వర్ణగ్రామంగా మార్చాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఒకేరోజు 772 సభలు నిర్వహించి, ప్రజల నుంచి సమస్యల తెలుసుకున్నట్లు తెలిపారు. మంచినీటి కొళాయిలు, మరుగుదొడ్లు, అంతర్గత రహదారులు, వ్యర్థాల నియంత్రణ, వాటర్ ట్యాంకుల ఏర్పాటు తదితర కనీస అవసరాలు తీర్చడంతోపాటు సభల్లో ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉపాధిహామీ పథకం పనులకు ఉదయమే 6 గంటల్లోపు వచ్చి 11 గంటల మధ్య ముగించుకెళ్లాలని సూచించారు.


ఉలవపాడులో జరిగిన గ్రామసభలో అధికారులకు సమంగా హాజరైన స్థానికులు

ఈసారి కోడూరు కబ్జా

పంట కాలువ ఆక్రమించి రోడ్డు నిర్మాణం ● అల్లీపురంలో రియల్టర్ల బరితెగింపు

నెల్లూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : కలెక్టర్ ఉత్తర్వులు అంటే లెక్కలేదు.. హైకోర్టు ఆదేశాలంటే భయమూ లేదు.. చట్టం వారి చుట్టం అన్నట్లుగా తయారైంది అల్లీపురంలోని అనధికార వివాదాస్పద లేఅవుట్లో పరిస్థితి. ఆ లేఅవుట్ పనులు మొదలైన రోజు నుంచి విమర్శలు వెల్లువెత్తుతుండగా, ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. ఓ మాజీ మంత్రి సోదరుడు, అనుచరులకు సంబంధించిన లేఅవుట్ కావడంతో నాడు ఒక్క అధికారి కూడా అటువైపు కన్నెత్తి చూడలేదు. ఏకంగా పంట కాలువలను కుదించి ఆరెకరాల కాలువ స్థలాన్ని కబ్జా చేసి రోడ్డు వేసినా పట్టించుకున్న నాథుడు లేడు. ఈ వ్యవహారంలో రూ.కోట్లు చేతులు మారాయన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికే బురద కాలువ, పల్లపు కాలువలను ఆక్రమించి రోడ్లు నిర్మించగా తాజాగా కోడూరు కాలువను కూడా ఆక్రమించి ఏకంగా బీటీ రోడ్డు వేశారు. సుమారు కిలోమీటర్ మేర లేఅవుట్ పరిధి మొత్తం కోడూరు కాలువపై రోడ్డు నిర్మించారు. ఈ రోడ్డునే లేఅవుట్‌లో రోడ్డుగా చూపిస్తూ ప్లాట్లు విక్రయిస్తున్నారు. కోడూరు కాలువ స్థలం సుమారు మూడెకరాలు కబ్జాకు గురైంది. ప్రసుత్తం అక్కడ విక్రయిస్తున్న విలువ ప్రకారం చూసుకుంటే ఈ కబ్జాకు గురైన కాలువ స్థలం విలువ సుమారు రూ.25 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇప్పటికే ఆరెకరాలకుపైగా ఆక్రమణ జరగ్గా దాని విలువ రూ.50 కోట్లకుపైగానే ఉంటుందని అంచనా. మొత్తంగా సుమారు రూ.75 కోట్ల విలువైన ప్రజా ఆస్తులను కబ్జా చేసి అక్రమార్కులు దర్జాగా సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా ఈ లేఅవుట్‌ను అనధికార జాబితాలో చేర్చిన కార్పొరేషన్ అధికారులు.. అక్కడ ఆక్రమణల జోలికి మాత్రం వెళ్లకపోవడం గమనార్హం.


కోడూరు కాలువను ఆక్రమించి వేసిన బీటీ రోడ్డు

● హైకోర్టు ఆదేశించినా...

అల్లీపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 255, 88-3, 88-2ఈ1, 88-1, 89/38, 112/3-బీ, 113/3-బీ, 113/3-ఏ2, 87, 67లలో కోడూరు కాలువ, బురద కాలువ, పల్లపు కాలువలు వెళుతున్నాయి. ఈ చుట్టుపక్కల భూములను లేఅవుట్‌గా మార్చిన కొందరు వ్యక్తులు ఈ కాలువ పోరంబోకు, కాలువ బండ్‌లను ఆక్రమించారు. దీంతో ఆయకట్టు రైతులు ఆందోళన చేపట్టి, 2022, ఆగస్టు 13వ తేదీన అప్పటి కలెక్టర్ చక్రధర్‌బాబుకు కాలువల ఆక్రమణపై ఫిర్యాదు చేశా రు. అధికారుల నుంచి చలనం లేకపోవడంతో అల్లీపురం స్థానికులైన మేకల అనీల్‌కుమార్‌తోపాటు మరికొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఇక్కడా ఆక్రమణలు తొలగించకుండానే అధికారులు తొలగించినట్లు హైకోర్టును తప్పుదారి పట్టించారు. మరోసారి పిటిషనర్లు కోర్టు మెట్లు ఎక్కడంతో ఈ దఫా పిటిషనర్ సమక్షంలో సర్వే చేసి, నాలుగు నెలల్లో ఆక్రమణలు తొలగించి నివేదించాలని హైకోర్టు గతేడాది మే నెలలో ఆదేశించింది. కానీ ఇప్పటికీ ఆక్రమణలు తొలగించలేదు. వైసీపీ పాలనలో అరాచకం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఇదొక నిదర్శనమని పలువురు వ్యాఖ్యానిస్తుండటం గమనార్హం. కాగా కాలువల ఆక్రమణపై ఇరిగేషన్ ఈఈ నాగరాజును వివరణ కోరగా గతంలో ఆక్రమణల తొలగింపునకు నెల్లూరు ఆర్డీవో నోటీసు ఇచ్చారని, అయితే అది జరగలేదని, తర్వాత మరో తేదీ చెబుతామని ఆర్డీవో చెప్పారని తెలిపారు. ఇప్పుడు కోడూరు కాలువపై రోడ్డుకు తాము అనుమతులు ఇవ్వలేదని, అసలు రోడ్డు వేసిన విషయం తమ దృష్టికి రాలేదని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సింహ వాహనంపై వెంకయ్య చిద్విలాసం

వెంకటాచలం : వెంకయ్యస్వామి 42వ ఆరాధనోత్సవాల్లో భాగంగా 6వ రోజు శుక్రవారం ఉదయం స్వామివారు సింహ వాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి గరుడ వాహనంపై కొలువుదీరిన వెంకయ్య స్వామి గ్రామంలో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. స్వామి వారికి స్వాగతం పలకడానికి మహిళలు తమ వాకిళ్లను రంగవల్లు లతో తీర్చిదిద్దారు. గొలగమూడి వాసులు స్వామి వారి ఊరేగింపు తమ వాకిలి ముందు ఒక్కక్షణం ఆగినా చాలన్నట్లుగా ఉద్వేగంతో కర్పూర హారతులు పట్టి మురిసిపోయారు.

● ఆరాధనోత్సవాల్లో చివరి రోజు శనివారం ఉదయం రథోత్సవం, రాత్రి తెప్పోత్సవం జరుగుతుందని ఆశ్రమ ఈవో బాలసుబ్రహ్మణ్యం వెల్లడించారు. కాగా, ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.



sf | సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నం.21, పటులాస్ రోడ్, చెన్నై-600002
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నం.46, వైట్స్ రోడ్, చెన్నై-600014
శాఖ కార్యాలయం: వార్డు నం.24-1, డోర్ నం.1676, బ్రహ్మానందపురం, దర్గామిట్ట, నెల్లూరు-524 003. ఫోన్ : 0861-232 2269

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) మరియు అనుబంధం-IV తో చదువబడుసెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు 60 రోజుల్లోగా ప్రకటనలో తెలిపిన మొత్తం 29.05.2024 నాటికి రుణఖాతా నం:NEL20230069 క్రింద బకాయి మొత్తం **రూ.39,85,206/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల ఆరు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ + ఖర్చులు ఇతర ఛార్జీలను వగైరాలు తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత: శ్రీ బ్రింగి వెంకట సుబ్బయ్య, సహ-రుణగ్రహీత: శ్రీమతి బ్రింగి నారాయణమ్మలను కోరుతూ సెక్షన్ 13(2) క్రింద 29.05.2024 తేది గల డిమాండ్ ప్రకటనను జారీ చేశారు.**

సదరు మొత్తాన్ని పూర్తిగాతిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇందులో వివరించిన ఆస్తిని అధీకృత అధికారి **21.08.2024**న స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

సదరు సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సమయం ఉన్నందున, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలు కోరబడుతున్నారు.

సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ వ్యవహారాలైనా **21.08.2024 నాటికి రూ. 40,78,826/- (రూపాయలు నలభై లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరవై ఆరు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఇతర ఛార్జీలు వగైరాలు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించుటకు లోబడియుంటాయి.

ఆస్తి షెడ్యూలు : ఆంధ్రప్రదేశ్, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం ఎస్ఆర్ఓ పరిధులు, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ, దొడ్ల రాఘవరెడ్డి నగర్, డి.నెం.బి-12-276 సమీపాన ప్లాట్ నం:38, బ్లాక్ నం:12, వార్డు నం:6, సర్వే నంలు.999, 1002/ఎ,1005,171, ఆర్‌సిసి బిల్డింగ్ ఏరియా 1080 చ.అ.లు, 160 చ.గ.ల విస్తీర్ణం గల ఆస్తి యావత్తు: సరిహద్దులు: తూర్పు: రోడ్, దక్షిణం: ప్లాట్ నం:39, పశ్చిమం: ప్లాట్ నం:21, ఉత్తరం: ప్లాట్ నం.37. ఎస్ఆర్ఓ బుచ్చిరెడ్డిపాలెం, టైటిల్ డీడ్ నం:5544/2022 లో పూర్తిగా మరియు మరింత స్పష్టంగా వివరించబడినది.

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్,
అధీకృత అధికారి తరఫున

తేది: 21.08.2024

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

గ్రామాల అభివృద్ధే గ్రామసభల లక్ష్యం

● అధికారుల తీరుపై ఎమ్మెల్యే దగుమాటి ఆగ్రహం


కావలిరూరల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కావ్య

కావలిరూరల్, ఆగస్టు 23 : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం గ్రామసభల్లో ప్రజలకు అవసరమైన పనులు గుర్తించి చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తుమ్మలపెంట సచివాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలు ముందుగా తెలుసుకుని ప్రజలతో చర్చించి గ్రామసభల్లో ఆమోదింప చేయాలన్నారు. ఇక్కడ అందుకు భిన్నంగా జరిగిందంటూ పంచాయతీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీడీ మృదుల, ఎంపీడీవో శ్రీధర్ బాబు, డీఎస్పీ వెంకటరమణ, తహసీల్దారు శ్రావణ్‌కుమార్, ఏపీవో శ్యామల, టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా త్వరలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభింపచేస్తామని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. బోగోలు మండలంలోని జువ్వలదిన్నెలో పంచాయతీ సర్పంచు మామిడి అంకమ్మ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమ శాఖ జనరల్ మేనేజర్ సుధాకర్, ఎంపీడీవో వెంకటసుబ్బారావు, తహసీల్దారు సురేష్‌బాబు, డీఎస్పీ వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకటేశ్వర్లు, మండల అధికారులు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు : పార్టీల కతీతంగా గ్రామాభివృద్ధి కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని 10 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. నార్తుఆములూరులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గ్రామాలు అభివృద్ధికి ఉపాధిహామీ పథకం నిధులు అవసరమన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మీనారాయణ, నాయకులు బండి అమర్‌రెడ్డి, నెల్లూరు నిరంజన్‌రెడ్డి, రుద్రయ్య, భాస్కర్, ప్రభాకర్, కరుణాకర్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామాలే ధ్యేయం : ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు : గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని కొండముడుసుపాలెంలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం సర్పంచులను కేవలం ఉత్సవ విగ్రహాలుగా చూసిందన్నారు. కానీ చంద్రబాబునాయుడు ఇటీవలే రూ.1450 కోట్ల ఆర్థికసంఘం నిధులను పంచాయతీలకు విడుదల చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇంటూరి సుశీల, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏడీఏ అనసూయ, డీఎల్‌పీవో కృష్ణమోహన్, సర్పంచు తుమ్మా కోటేశ్వరమ్మ, ఏపీడీ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు : పంచాయతీల ఆర్థిక బలోపేతమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ఆత్మకూరు గ్రామం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామ సభలో ఆయన పాలొని మాట్లాడారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి, అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులు అందించిన అర్జీలపై అక్కడే ఉన్న వివిధ శాఖల మండల అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ విజయ, సర్పంచు నాళం గోవిందమ్మ పాల్గొన్నారు.

జలదంకి : ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపునకు సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలకు మంచి స్పందన వచ్చింది. మడంలంలో 17 పంచాయతీలలో గ్రామసభలు జరిగాయి. గ్రామాల అభివృద్ధికి పనులు గుర్తించారు.

వలేటివారిపాలెం: మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనుల గుర్తింపుపై గ్రామసభలు జరిగాయి. వలేటివారిపాలెం పంచాయతీ కార్యాలయంలో జరిగిన సభలో పంచాయతీ కార్యదర్శి స్వాతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సాదు శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్ వీరమోసు అంజయ్య, టీడీపీ నాయకులు వలేటి మధుసూదన్ రావు, వలేటి నరసింహం, కాకుమాను మాల్యాద్రి, పరిటాల బాస్కర్‌రావు, కాకుమాను ఆంజనేయులు పాల్గొన్నారు.

కొండాపురం : మడంలంలోని 19 పంచాయతీలలో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఆదేశాల మేరకు గ్రామాల్లో సీసీ రోడ్లు, పొలాలకురోడ్లు, భూములకు సరిహద్దు కందకాలు తవ్వడం, వ్యక్తిగత భూములలో వ్యవసాయ బావులు నిర్మాణం, తదితర పనులు గుర్తించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో ఎం.బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. భీమవరప్పాడులో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ల చిత్రపటాలను టీడీపీ నేత ఎమ్.వెంకటేశ్వర్లు అధికారులకు అందచేశారు.

కలిగిరి : మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నందనవనం ప్రభాకరరావు, ఎంపీడీవో రంగసుబ్బరాయుడు, ఎంపీపీ మెట్టుకూరు శిరీష, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పనులు గుర్తించి ఆమోదం తెలిపారు.

లింగసముద్రం : ఉపాధిహామీ పథకం ద్వారా పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా అటవీ అధికారి శ్రీనివాసరెడ్డి చెప్పారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో పనుల గుర్తింపుపై గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభలలో ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, టీడీపీ నేతలు యు మాధవ, ఎన్ నారాయణ, ఆర్ మాలకొండయ్య, ఎల్ ప్రసాద్, ఎ.రంగయ్య, జి.ప్రసాద్ పాల్గొన్నారు.

చేజర్ల : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపీడీఓ విజయ లలిత తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల సమక్షంలో నిర్వహించిన గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధుల, గ్రామస్థులు పాల్గొన్నారు.


ఉలవపాడు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఇంటూరి


కొండాపురం : మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి అలీ


కలిగిరి : గ్రామసభలో పాల్గొన్న చిరంజీవిరెడ్డి


లింగసముద్రం : సభలో డీఎఫ్‌వో శ్రీనివాసరెడ్డి


జలదంకి : గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

మర్రిపాడు: మండలంలోని 24 పంచాయితీల్లో మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించి అధికారులు గ్రామసభలు నిర్వహించారు. పొలాల దారులకు మట్టిరోడ్లు, గ్రామాల్లో సిమెంట్, తారు రోడ్లు, డ్రైనేజీ పనులకు సంబంధించి సమస్యలను గుర్తించి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా పనులు మంజూరు కోసం తీర్మానాలు చేశారు. డీసీపల్లిలో జరిగిన క్యార్యక్రమంలో డీఎల్‌పీవో నారాయణ, టీడీపీ మండలాధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, శాఖమూరి నారాయణ, కార్యదర్శులు, పాల్గొన్నారు

సంగం : పంచాయతీల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలు అట్టహాసంగా జరిగాయి. ప్రజలు పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికొచ్చారు. అధికారులు వాటిని నమోదు చేసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. సంగంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయులురెడ్డి, టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

● జండాదిబ్బలో జరిగే గ్రామసభకు కలెక్టర్ ఆనంద్ హాజరవుతారని సాయంత్రం వరకు మండలస్థాయి అధికారులు వేచి చూశారు. చివరికి కలెక్టర్ రారని ఉన్నతాధికారులు చెప్పడంతో వారు గ్రామసభను నిర్వహించారు.

ఉదయగిరి రూరల్: 17గ్రామ పంచాయతీల్లో అధికారులు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. పంచాయతీల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి పనులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేశారు. గంగిరెడ్డిపల్లిలో జరిగిన సభలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పాల్గొన్నారు. పాఠశాల ఆవరణను ఉపాధి నిధులతో చదును చేయించాలని ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. అలాగే ఎంపీడీవో ఈశ్వరమ్మతోపాటు ప్రత్యేకాధికారులు వారికి కేటాయించిన పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బయ్యన్న, సర్పంచ్ వరలక్ష్మి, ఓబులరెడ్డి, శ్రీరాములు, తుమ్మల కిరణ్, గడ్డం నాయుడు పాల్గొన్నారు.

వరికుంటపాడు: మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు, జడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, నాయకులు లక్ష్మీనారాయణ, గంగవరపు పుల్లయ్య, చంద్ర ప్రభాకర్, ఈ వోపీఆర్డీ సికిందర్, సర్పంచులు నారాయణమ్మ, మహేష్, సుశీల, అరికొండ పెంచలమ్మ, ఉప సర్పంచ్ పాలకొల్లు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపీడీవో మల్లికార్జున్ వరికుంటపాడు, రామాపురం సభలను పరిశీలించారు.

గ్రామస్థులతో కలెక్టర్ ముఖాముఖి


గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

ఆత్మకూరు : మండలంలోని నువ్వూరుపాడులో జరిగిన గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ ఆనంద్ ముందు వెళ్లబోసుకున్నారు. భూముల రీసర్వే వల్ల గ్రామాల రైతుల మధ్య విబేదాలు, తగాదాలు వస్తున్నట్లు విన్నవించారు. చెరువును రావులకొల్లుకు చెందిన కొందరు ఆక్రమించుకోవడంతో ఉపాధి పనులు చేసుకునే వెసులుబాటులేదని ఆవేదన వ్యక్తం చేశారు. అశ్వనీపురంలో శ్మశానానికి వెళ్లేందుకు దారిని అడ్డగించి ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. పాతజంగాలపల్లిలో సైతం శ్మశానంలోకి వెళ్లేందుకు దారి కల్పించాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ శ్మశానానికి దారులను ఉపాధిహామీ, జడ్పీ నిధులతో వేయిస్తామన్నారు. ఆక్రమణలు ఉంటే సర్వే చేసి వెంటనే తొలగిస్తామని తెలిపారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటుకు పనులు వేగవంతం చేస్తామన్నారు. అంతకుముందు టంగుటూరి ప్రకాశంపంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నంనాయుడు, ఇన్‌చార్జ్ ఆర్డీవో ప్రేమ్‌కుమార్, ఎంపీడీవో పి ఐజాక్‌ప్రవీణ్, తహశీల్ధారు వి సుధీర్బాబు, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ దొరసానమ్మ, నువ్వూరుపాడు, అశ్వనీపురం, అంబేద్కర్‌నగర్, పాతజంగాలపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సీతారామపురం : గ్రామ పంచాయతీలోని సచివాలయం బిట్-2లో సర్పంచ్ కొడవటికంటి భాగ్యకుమారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ప్రజా నిర్ణయాలకు గ్రామసభలతో శ్రీకారం చుట్టి వారికి జవాబుదారీగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఇన్‌చార్జి ఎంపీడీవో భార్గవి, ఎంపీటీసీ తమ్మిశెట్టి వెంకట సుబ్బమ్మ, కార్యదర్శి జీవన్‌కుమార్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.


వింజమూరు : మాట్లాడుతున్న నిర్మలాదేవి

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): నందిపాడు, దుత్తలూరు, కొత్తపేట, నర్రవాడ, బ్రహ్మేశ్వరం, ఏరుకొల్లు తదితర పంచాయతీల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో సంధ్యారాణి పలు పంచాయతీల్లో గ్రామసభలను పరిశీలించారు. టీడీపీ నేత చంద్ర మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

వింజమూరు : మండలంలోని 12 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. వింజమూరు పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ నిర్మలాదేవి హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ సృజన, జడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, పంచాయతీ ఈవో శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


చేజర్ల: చిత్తలూరులో పాల్గొన్న గ్రామస్థులు


సంగం: వెంగారెడ్డిపాలెంలో మాట్లాడుతున్న సర్పంచ్


సీతారామపురం: మాట్లాడుతున్న సర్పంచ్


ఉదయగిరి రూరల్: వినతిపత్రం ఇస్తున్న టీచర్లు


వరికుంటపాడు: గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

ముగిసిన గ్రామదేవతల తిరునాళ్ల

అనంతసాగరం, ఆగస్టు 23: లింగంగుంట గ్రామ దేవతలు అంకాళమ్మ, చింతాలమ్మ తిరునాళను భక్తులు మూడు రోజులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం (చివరిరోజు) అమ్మవారికి భక్తులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

డీలర్ల సమావేశం

ఉదయగిరి రూరల్, ఆగస్టు 23: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం మండల చౌక దుకాణాల డీలర్లతో తహసీల్దారు ఎం.సుభద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో డీడీలు చెల్లించి వినియోగదారులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని సూచించారు. దుకాణాల నిర్వహణలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఓటరు సర్వే పరిశీలన

వరికుంటపాడు, ఆగస్టు 23: కాకొల్లువారిపల్లిలో జరుగుతున్న ఇంటింటా ఓటరు సర్వేను శుక్రవారం తహసీల్దారు ఎస్ఎండీ హుసేన్ పరిశీలించారు. నూతన ఓటర్లు మార్పులు, చేర్పులు, తొలగింపులపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అలాగే రామాపురం సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం విరువూరులో అటవీ భూమిని పరిశీలించి అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), ఆగస్టు 23: ఉలవారిపాళెం గ్రామంలో శుక్రవారం ఇన్‌చార్జి పశువైద్యాధికారి మధు సూచన మేరకు సిబ్బంది పశువులు, దూడలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రినాయుడు, వెటర్నరీ అసిస్టెంట్ రమేష్‌బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

ఉలవపాడు, ఆగస్టు 23: ఉలవపాడు ఎస్సైగా అంకమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న బాజీరెడ్డి వీఆర్‌కు బదిలీ అయ్యారు. స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సైకు సాదర స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రకేసరి టంగుటూరికి ఘన నివాళి


ఉదయగిరిరూరల్: నివాళులర్పిస్తున్న తహసీల్దారు, సిబ్బంది


అనంతసాగరం: గ్రంథాలయంలో విద్యార్థుల నివాళి


సంగం: నివాళులర్పిస్తున్న విద్యార్థులు


ఏఎస్ పేట: నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు, అధికారులు, సిబ్బంది

కందుకూరు, ఆగస్టు23: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా శుక్రవారం ఆంధ్రకేసరి సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని కోవూరు రోడ్డులోని ఆంధ్రకేసరి విగ్రహానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెల్లదొరల తుపాకీకి ఎదురొడ్డి గడగడలాడించిన మహనీయుడు టంగుటూరి మనప్రాంతవాసి కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు మంచిరాజు మురళి, ఇప్పగుంట నాగరాజారావు, ఇప్పగుంట మాధవరావు, పవని నాగేంద్ర ప్రసాదు, గణపతిరాజు శేషగిరిరావు, కాకర్ల రాజగోపాల్, రాధాకృష్ణమాచార్యులు, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గట్టమనేని హరిబాబు, డాక్టరు తన్నీరు మల్లికార్జున, దామా మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఉలవపాడు: టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనంతసాగరం: స్థానిక గ్రంథాలయం, తహసీల్దారు కార్యాలయంలో టంగుటూరి జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజానికి చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దారు వీరవసంతరావు, గ్రంథాలయాధికారి నారాయణరావు, బీసీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎం.సుభద్ర, సిబ్బంది, డీలర్లు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీటీ చెన్నకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ సందానీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రమేష్, ప్రొఫెసర్లు నారాయణస్వామి పాల్గొన్నారు.

దుత్తలూరులో..: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి తహసీల్దారు నాగరాజు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంగం: స్థానిక శాఖ గ్రంథాలయంలో అధ్యాపకులు నా రాయణరెడ్డి, ఉపాధ్యాయులు మాల్యాద్రి టంగుటూరి ప్రకాశంపంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లైబ్రేరియన్ రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.


కందుకూరులో ప్రకాశం పంతులుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

ఏఎస్ పేట : స్థానిక మండల కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసలు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీతారామపురం: స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజాద్‌భాషా, సుభాన్‌భాష, వెంగయ్య, జయరామిరెడ్డి పాల్గొన్నారు.


సీతారామపురంలో...


ఉలవపాడులో పూలమాలు వేసిన అధ్యాపక సిబ్బంది

ప్రజల కోసం పరితపించే ప్రభుత్వం టీడీపీ


మాజీ ఎమ్మెల్యే బొల్లినేనితో కలిసి సెల్ఫీ తీసుకుంటున్న కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

కావలి, ఆగస్టు 23: ప్రజల కోసం పరితపించి సేవ చేసేది టీడీపీ ప్రభుత్వమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని అన్న క్యాంటీన్ ఎదురుగా 100అడుగుల ఎత్తులో ఉన్న జాతీయ జెండా ఐకాన్‌ను శుక్రవారం ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని వెంకటరామారావుతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం ఐకాన్ నిర్మాణం ఆవశ్యకతను తెలియచేస్తూ అక్కడ ఆయనతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ల కృషితో కావలి-తుమ్మలపెంట రోడ్డు నిర్మాణానికి సెప్టెంబరు1న పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే తుమ్మలపెంటవద్ద ఉన్న పర్యాటక కేంద్రం కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, నేతలు గుత్తికొండ క్రిషోర్, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య పాల్గొన్నారు.

పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ఏఎస్ పేట, ఆగస్టు 23: పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు డీవైఈఓ గోపాల్ ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం ఆయన గుంపార్లపాడులోని జెడ్పీ హైస్కూల్‌ను తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశమై సలహాలు ఇచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఇటీవల నాటిన మొక్కలను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం పోతులూరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Nellore-2 బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన లిగొల్ల ప్రకారం యావన్మందికి తెలుపునది శ్రీ దాసరి శ్రీనివాసులు తండ్రి వెంకయ్య, గౌరవరం, కావలి టౌన్-2, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా గారికి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిస్టరు తనఖా చేయించుకొని ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి హక్కులు, భాగ్యులు క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

SCHEDULE

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా, కావలి సబ్-రిజిస్ట్రారులో చేరిన, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (NUDA) లో చేరిన, కావలి మండలం, గౌరవరం గ్రామ పంచాయితీలో చేరిన, గౌరవరం గ్రామ సర్వే నెం.280/1B1దులో 53 అంకణములా 65 చ.అ.లు లేక 481.22 చ.గల ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: దవ్వాల వెంకటరమణయ్య గారి ఇల్లు కొంత వరకు, మరియు దవ్వాల క్రిష్ణయ్య గారి యిల్లు, స్థలము కొంత వరకు, పడమర: సర్వీస్ రోడ్డు, ఉత్తరం: గుడిపల్లి వెంకట రమణయ్య గారి యిల్లు, స్థలము కొంత వరకు మరియు నిమ్మల దామోదర్ గారి యిల్లు కొంత వరకు. యీ హద్దులలోని 53 అంకణములా 65 చ.అ.లు లేక 481.22 చ.గ. స్థలము. యిందుకు సంబంధించిన యావత్తు యీజిమెంటు హక్కులతోటిన్నీ.

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

దివ్యాంగుడికి ఆధార్‌కార్డు మంజూరు

ఉదయగిరి రూరల్, ఆగస్టు 23: స్థానిక సినిమాహాలువీధికి చెందిన షేక్ ఖాజావలి అనే దివ్యాంగుడికి తహసీల్దారు ఎం.సుభద్ర శుక్రవారం ఆధార్‌కార్డు మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారు. గత కొన్నేళ్లగా ఖాజావలి ఒంటరిగా జీవిస్తున్నాడు. ఆరునెలల కిం దట కుక్కకాటుకు గురై అతను వైద్యం చేయించుకోవడంలో నిర్లక్ష్యం గా వ్యవహరించడంతో వైద్యులు కాలు తొలగించారు. దీంతో పింఛ న్‌కు దరఖాస్తు చేసుకొనేందుకు ఆధార్ లేక అవస్థలు పడుతుండే వాడు. సమాచారం తెలుసుకున్న తహసీల్దారు వీఆర్వోలతో కలిసి కా ర్యాలయ ఆవరణలోని ఖాజావలి వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలోని ఆధార్ నమోదు కేంద్రంలో అతనికి ఆధార్ నమోదు చేయించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సందానీ, వీఆర్వోలు జాఫర్, వెంకటేశ్వర్లు, అంజాద్ పాల్గొన్నారు.

ప్రైవేట్ బస్ కింద నలిగిన వృద్ధుడి కాలు

ఏఎస్ పేట, ఆగస్టు 23: ప్రైవేట్ ట్రావెల్ బస్సు చక్రాల కింద కడప పట్టణానికి చెందిన వృద్ధుడు (60) కాలు నలిగిన సంఘటన శుక్రవారం సాయంత్రం మండలకేంద్రంలో చోటు చేసుకుంది. దర్గాకు వచ్చిన ఆయన సాయంత్రం తిరుగు ప్రయాణంలో బస్టాండ్ సెంటర్‌కు వచ్చి అక్కడ మద్యం సేవించి బస్సు కోసం కాలు చాపి కూర్చున్నాడు. ఈ సమయంలో అటుగా వచ్చిన ప్రైవేట్ బస్సు వెనుక చక్రాలు వృద్ధుడి కాలు తొక్కుకుంటు వెళ్లింది. గమనించిన స్థానికులు కేకలు వేసిన డ్రైవర్ బస్సు ఆపకుండా వెళ్లిపోయాడు. పోలీసులు గమనించి 108లో వృద్ధుడిని చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

కావలి టౌన్, ఆగస్టు 23: జవహర్ భారతి డిగ్రీ కళాశాల లో శుక్రవారం ప్రిన్సిపాల్ సుబ్రమణ్యంనాయుడు అధ్యక్షతన జాతీయ అంతరిక్ష దినోత్సవం జరిగింది. భౌతికశాస్త్ర అధ్యాపకుడు సీవీ సుబ్బారావు మాట్లాడారు. ఆగస్టు 23న చంద్రయాన్ 3విక్రమ్ ల్యాండర్ సేఫ్‌గా చంద్రుని దక్షిణధృవంలో ల్యాండ్ అయిన సందర్భంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటామన్నారు. ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం నాయుడు మా ట్లాడుతూ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ దేశానికే గర్వకారణమన్నారు. స్పేస్ లోగో, ఫ్లకార్డులు ప్రదర్శించారు.

వృద్ధులకు చీరల పంపిణీ

కావలి టౌన్: వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ ఉషారాణి సౌజన్యంతో వృద్ధు లకు చీరలు, భోజన ప్యాకెట్లు అందించారు. కార్యక్రమంలో సంయుక్త సంస్థ అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ మానసిక వైద్య నిపుణులు పార్థసారథి, చర్మవ్యాధుల నిపుణులు ఉషారాణి దంపతులు పేదలు, వృద్ధులు, అనాథలకు అండగా ఉండటం అభినందనీయమన్నారు.

'ఉపాధి'లో అక్రమాలు అరికట్టండి

● మండల సమావేశంలో జడ్పీటీసీ ఆగ్రహం

వలేటివారిపాలెం, ఆగస్టు 23: బడేవారిపాలెంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టకుంటే పీడీకి ఫిర్యాదు చేస్తానని జడ్పీటీసీ ఇంటూరి భారతి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ పనికి వెళ్లిన వారికి రోజుకు రూ.120, వెళ్లని వారికి రూ.300 కూలి ఇవ్వడం, దీనిని ప్రశ్నిస్తే పని కల్పించకపోవడం, పనులు కావాలని కోరిన వారిని అసలు పట్టించుకోకపోవడం ఏమిటని సంబంధిత అధికారులను నిలదీశారు. కూలీలకు సమానవేతనం ఇవ్వకుండా ఇలా ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మూడు నెలలకోసారి జరిగే సమావేశానికి కూడా ఆశాఖ ఏపీఎం రాకపోవడమేమిటని ప్రశ్నించారు. వర్షాలకు కురుస్తునందున్న సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాని తెలిపారు. అయ్యవారిపల్లెలో పశువు మృత్యువాత పడి ఏడాది దాటినా నష్ట పరిహారం చెల్లించడంతో జాప్యం ఎందుకు జరుగుతుందని ఎంపీపీ సంబంధిత విద్యుత్‌శాఖాధికారిని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శేషుబాబు, వైద్యాధికారి మణిదీపిక, విద్యుత్ ఏఈ మధుబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శిరీషా, వివిధ శాఖల అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.